» సంపుటి 1, సంచిక 8

# న్యూ ఇండియా సమాచార్

» అక్టోబర్ 16-31, 2020
ఉచిత పంపిణీ కోసం



# సగటు జీవికి రెక్కలు

"హవాయ్ చెప్పులతో నడిచే" వారికి "విమాన ప్రయాణ సౌఖ్యం"
కల్పించాలన్న ప్రధానమంత్రి కల సాకారం



# "మన రైతులు, గ్రామాలే ఆత్మ నిర్భర్ భారత్ కు మూలం"

**ప్రధాన మంత్రి 'మన్ కీ బాత్' తాజా చర్చావేదికలో కథలు చెప్పడం, వ్యవసాయ రంగంలో సంస్కరణలు, స్వాతంత్ర్య సమర యోధులు, సంస్కర్తలకు నివాళి అర్పించడం వంటి పలు అంశాలు ప్రస్తావించారు.**

**కథలు చెప్పడం:** కరోనా సంక్షోభం ఇప్పుడు కుటుంబాల్లో బంధాలను బలోపేతం చేసింది. గతంలో ప్రతీ కుటుంబంలోనూ పెద్దలుండే వారు. వారు ఎన్నో రకాల కథలు చెబుతూ ఇంటి సభ్యుల్లో స్ఫూర్తిని, కొత్త శక్తిని నింపే వారు. అటువంటి అద్భుతమైన కళ కథలు చెప్పడం. నాగరికత ఎంత ప్రాచీనమైనదో, కథలు చెప్పడం అనే ప్రక్రియ అంత ప్రాచీనమైనది.

**విదేశాల్లో భారతదేశం:** సీదూ డెంబెల్, మాలిలోని కీటాలో ఒక పాఠశాల ఉపాధ్యాయుడు. ఆయనకు మరో గుర్తింపు సైతం ఉండేది. ప్రజలు ఆయనను హిందుస్తానీ బాబు అని పిలిచే వారు. ప్రతీ ఆదివారం ఆయన "బాలీవుడ్ పాటల్లో భారతీయత" అనే శీర్షికతో గంట పాటు సాగే ఒక రేడియో కార్యక్రమాన్ని సమర్పించే వారు.

**వ్యవసాయం:** కరోనా మహమ్మారి కల్లోలం సృష్టించిన సంక్లిష్ట సమయంలో మన వ్యవసాయ రంగం, రైతన్నలు దాన్ని తట్టుకుని నిలబడ్డారు. వ్యవసాయ రంగం, మన రైతన్నలు, మన గ్రామాలే ఆత్మనిర్భర్ భారత్ కు మూలస్తంభం.

**మహారాష్ట్ర:** మూడు నాలుగు సంవత్సరాల క్రితం మహారాష్ట్ర ప్రభుత్వం ఎపిఎంసి చట్టం నియమనిబంధనల పరిధి నుంచి పళ్లు, కూరగాయలకు విముక్తి కలిగించింది. దీంతో ఆ రాష్ట్రంలో పళ్లు, కూరగాయలు పండించే రైతన్నల స్థితిగతులు ఎంతో మెరుగుపడ్డాయి. శ్రీ స్వామి సమర్థ్ ఫార్మర్, ప్రొడ్యూసర్ కంపెనీ రైతులు, ఉత్పత్తిదారుల సంఘం. ఇది రైతులు పుణె, ముంబై నగరాల్లో వారాంతపు మార్కెట్లు నిర్వహించుకునేందుకు రైతులకు సహాయపడింది. మధ్యదళారుల ప్రమేయం లేకుండా 70 గ్రామాలకు చెందిన సుమారు 4500 మంది రైతన్నలు ఈ మార్కెట్లలో తమ ఉత్పత్తులు విక్రయిస్తున్నారు.

**తమిళనాడు:** మరో చక్కని ఉదాహరణ తమిళనాడు. అక్కడ రైతులు, ఉత్పత్తిదారులు కలిసి బనానా ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ఏర్పాటు చేశారు. కరోనా లాక్ డౌన్ సమయంలో ఆ కంపెనీ సమీపంలోని గ్రామాల నుంచి వందలాది మెట్రిక్ టన్నుల కూరగాయలు, పళ్లు సేకరించి చెన్నైలో రకరకాల కూరగాయల కిట్లు సరఫరా చేసింది.

**ఉత్తరప్రదేశ్ :** మరో రైతుల బృందం లక్నోకు చెందిన ఇరాడా ఇటువంటిదే. కరోనా లాక్ డౌన్ సమయంలో ఇరాడా పంట పండించే వారి నుంచి పళ్లు, కూరగాయలు నేరుగా సేకరించి మార్కెట్లలో విక్రయించేది.

**గుజరాత్:** ఇస్మాయిల్ భాయ్ గుజరాత్ లోని బనస్కాంత జిల్లాలకు చెందిన రాంపురా గ్రామ రైతు. అతను కొత్త విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం, డ్రిప్ ఇరిగేషన్ ఉపయోగించి బంగాళాదుంప పండిస్తాడు. ఇప్పుడదే ప్రత్యేకత అయింది.

**గాంధీజీ, శాస్త్రీజీ స్మరణ:** అక్టోబర్ 2వ తేదీ పవిత్రమైనది. ఇద్దరిని భారతమాత ముద్దు బిడ్డలు మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిలను ఆ రోజున మనం స్మరించుకుంటాం. మహాత్మాగాంధీ ప్రవచించిన ఆర్థిక సిద్ధాంతాలను ఒంటబట్టించుకుని, స్వీకరించి, అమలుపరిచి ఉంటే ఈ రోజు ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ అవసరమే ఉండేది కాదు.

**జెపి, నానాజీలకు నివాళి :** అక్టోబర్ 11 భారతరత్న లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ జీ, భారతరత్న నానాజీ దేశ్ ముఖ్ ల జయంతి. ఆ రోజు వారిద్దరినీ స్మరించుకుంటాం.

**రాజ్ మాత శతజయంతి:** రాజ్ మాత విజయ రాజే సింధియా తన జీవితాన్ని ప్రజల సేవకు అంకితం చేశారు. అక్టోబర్ 12వ తేదీ ఆమె శతజయంతి వేడుకలు ముగిశాయి.

**భగత్ సింగ్:** సెప్టెంబర్ 28వ తేదీన మనం షాహిద్ వీర్ భగత్ సింగ్ జయంతి వేడుకలు జరుపుకున్నాం. ఆయన స్వాతంత్ర్య సమర యోధుడే కాదు, పండితుడు, సిద్ధాంతకర్త.

**సర్జికల్ దాడి:** నాలుగు సంవత్సరాల క్రితం సుమారు ఇదే కాలంలో సర్జికల్ దాడుల ద్వారా మన సైనికుల సాహసం, పరాక్రమం, శౌర్యం ప్రపంచం యావత్తు కళ్లారా చూసింది. సైనికుల లక్ష్యం ఒకటే : భారతమాత కీర్తిని, ఆత్మగౌరవాన్ని కాపాడడం.

మన్ కీ బాత్ కోసం ఈ క్యుఆర్ కోడ్ స్కాన్ చేయండి.

# న్యూ ఇండియా సమాచార్

సంపుటి 1, సంచిక 8 అక్టోబర్ 16-31, 2020



సంపాదకుడు
కులదీప్ సింగ్ ధత్వాలియా,
పిడిజి, పిఐబి, న్యూఢిల్లీ

కన్సల్టింగ్ ఎడిటర్
వినోద్ కుమార్

అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్
శరత్ కుమార్ శర్మ, ప్రొఫెషనల్

డిజైనర్
రవీంద్ర కుమార్ శర్మ



ముద్రణ, ప్రచురణ
సత్యేంద్ర ప్రకాష్
డిజి, బిఓసి
తరపున బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ &
కమ్యూనికేషన్

**Printed at**
Infinity Advertising services Pvt.Ltd.
FBD-One Corporate Park, 10th floor,
New Delhi-Faridabad border, NH-1,
Faridabad-121003

ప్రచురించిన వారు
బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ &
కమ్యూనికేషన్,
రెండో అంతస్తు,
సూచనా భవన్,
న్యూఢిల్లీ -110003

న్యూ ఇండియా సమాచార్

RNI No. : DELTEL/2020/78829

response-nis@pib.gov.in


## లోపలి పేజీల్లో


» 1 సంపాదకీయం » పేజీ 02

» 2 నివాళి : సర్దార్ పటేల్ జ్ఞాపకాలు » పేజీ 03

» 3 సంక్షిప్త వార్తలు » పేజీ 04-05

» 4 అమృత్ పథకం: భవిష్యత్ నగరాలు » పేజీ 06-07

» 5 మౌలిక వసతులు: రోడ్లు, వంతెనలు » పేజీ 08-09

» 6 ప్రధాన కార్యక్రమం: నైపుణ్య భారత్ » పేజీ 10-12

» 7 అనుసంధానత: గ్రామీణ ఇంటర్నెట్ » పేజీ 13

» 8 ప్రత్యేక నివేదిక : ఫిట్ భారత్ » పేజీ 14-16

» 9 పార్లమెంటు సమావేశం » పేజీ 17

» 10 కవర్ పేజీ కథనం : ఉడాన్ పథకం » పేజీ 18-22

» 11 సాధికారత : పెన్సిల్ గ్రామం » పేజీ 23

» 12 పథకం : డిడి ఉచిత డిష్ » పేజీ 24-26

» 13 కరోనాపై పోరాటం » పేజీ 27

» 14 యుఎన్ జిఏ : ఐక్యరాజ్యసమితి సంస్కరణ » పేజీ 28-29

» 15 కాలమ్ : పివి సింధు » పేజీ 30

» 16 పర్యావరణం : స్వయంసమృద్ధ గ్రామాలు » పేజీ 31

» 17 సానుకూల వైఖరి : భారత పరివర్తన » పేజీ 32

# సంపాదకీయం

సాదర నమస్కారం,

న్యూ భారత్ సమాచార్ తాజా సంచిక కోసం మీరంతా ఎదురుచూస్తూ ఉండవచ్చు. అక్టోబర్ 31వ తేదీన సర్దార్ పటేల్ 145వ జయంతిని పురస్కరించుకుని జాతి ఆయనను స్మరించుకుంటూ ఆ రోజున రాష్ట్రీయ ఏక్ తా దివస్ గా పాటించనుంది.

సర్దార్ పటేల్ రాజకీయంగా దేశాన్ని ఐక్యంగా చేస్తే ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ వాస్తవిక దృక్పథంతో దేశాన్ని ఐక్యం చేస్తూ ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ లక్ష్యం దిశగా పయనింపచేస్తున్నారు. గత ఆరు సంవత్సరాలుగా భారతదేశం పురోగతి ఎన్నో కొత్త కోణాలను ఆవిష్కరించింది. పలు అంతర్జాతీయ వేదికల్లో భారతదేశం తప్పనిసరిగా భాగస్వామి కావడంలోనే అది ప్రతిబింబిస్తుంది.

ప్రభుత్వ ప్రాధాన్యతల్లో గ్రామాలు, గ్రామీణ పేదలు, రైతులకు ఎప్పుడూ అగ్రస్థానం లభిస్తోంది. ప్రభుత్వం పట్టణాలలో నివసించే పేద ప్రజలకు కూడా అదే తరహాలో మౌలిక వసతులు కల్పిస్తామని భరోసా ఇచ్చింది.

విమాన ప్రయాణం అనేది దీర్ఘ కాలంగా సామాన్య ప్రజలకు ఒక స్వప్నంగానే ఉంది. ఉడాన్ పథకం హవాయి చెప్పులతో తిరిగే వారికి కూడా రెక్కలు అందించి విమాన ప్రయాణాన్ని సుసాధ్యం చేసింది. అలాంటివే ఎన్నో ప్రభుత్వ విజయాలను ఈ సంచికలో పొందుపరిచాం.

ఐక్యరాజ్య సమితి 75వ వార్షిక సమావేశంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి వ్యవస్థలో త్వరితగతిన సంస్కరణలు తీసుకురావలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఎంతకాలం భారత్ ఐక్యరాజ్యసమితి విధాన నిర్ణయ వ్యవస్థకు దూరంగా ఉండాలి అని ఆయన ప్రశ్నించారు. ఈ సంచికలో ఐక్యరాజ్యసమితికి ఆయన ఇచ్చిన సందేశాన్ని కూడా ప్రచురించాము.

ఈ పత్రిక ప్రభుత్వ ప్రచార మాధ్యమం ఏ మాత్రం కాదు. సరైన సమాచారానికి చక్కని వేదిక.

ఈ పత్రిక గ్రామ పంచాయతీలు, జిల్లా పంచాయతీలు, పంచాయత్ సమితులు, గ్రంథాలయాలు, ఎంఎల్ఏలు, ఎంపిలు, అధికారులు, పాత్రికేయులు అందరికీ అందుబాటులో ఉంటుంది.

ఈ పత్రిక ఇ-పుస్తకం ఇప్పుడు 5 కోట్ల మందికి అందుబాటులో ఉంది.

మీ అందరి అభిప్రాయాలు, సలహాల కోసం మేం ఆతృతగా ఎదురు చూస్తున్నాం.

మీ అభిప్రాయాలు మాకు తెలియజేయండి. :

చిరునామా : బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ అండ్ కమ్యూనికేషన్,
రెండవ అంతస్తు, సూచనా భవన్, న్యూఢిల్లీ -110003.

e-mail : response-nis@pib.gov.in

మీ అందరి ఆశీస్సులతో

(కె.ఎస్. ధత్వాలియా)

# పలు ఉద్యమాల మహానేత



రాచరిక రాజ్యాలను దేశంలో విలీనం చేయడం ద్వారా సర్దార్ పటేల్ ప్రజాస్వామ్యం అనే దివ్య సౌధాన్ని నిర్మించారు.

జమ్ము కశ్మీర్ కు 2019 అక్టోబర్ 31వ తేదీ అర్ధరాత్రి ప్రత్యేక అధికారాలు గల రాష్ట్రం హోదా రద్దు కావడంతో దేశ ప్రథమ హోం మంత్రి సర్దార్ పటేల్ కల పరిపూర్ణం అయింది. ఆ రాష్ట్రానికి ప్రత్యేక హక్కులు ప్రసాదిస్తున్న రాజ్యాంగంలోని 370, 35 ఎ అధికరణాలు రద్దు చేయడం ద్వారా పార్లమెంటు సర్దార్ పటేల్ కల నెరవేరేందుకు మార్గం సుగమం చేసింది. అక్టోబర్ 31వ తేదీ సర్దార్ పటేల్ జన్మదినం కావడం, కశ్మీర్ ను లాంఛనప్రాయంగా ప్రధాన జాతీయ స్రవంతిలోకి తీసుకురావడం యాదృచ్ఛికం ఎంత మాత్రం కానే కాదు. సర్దార్ పటేల్ జయంతిని భారతదేశం రాష్ట్రీయ ఏకతా దివస్ గా పాటిస్తోంది.

"సమైక్య భారత నిర్మాత" కు జమ్ము కశ్మీర్ ను ప్రధాన జాతీయ స్రవంతిలోకి తీసుకురావడాన్ని మించిన నివాళి ఏదీ ఉండదు. "కశ్మీర్ సమస్య గనుక నా చేతిలో ఉండి ఉంటే దాన్ని పరిష్కరించడానికి ఇంత సుదీర్ఘ సమయం పట్టేది కాదు" అని సర్దార్ పటేల్ ఒకసారి అన్నారు. అది సర్దార్ సాహెబ్ తీరని కలగానే మిగిలిపోయింది అని 2019 అక్టోబర్ 31వ తేదీన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.

రాజ్యాంగ సభలో ప్రత్యేక ఎలక్టొరేట్ ను రద్దు చేయడం, అధికార బదిలీ సమయంలో ప్రభుత్వం ఏర్పాటుకు చర్చలు జరపడంలో ఆయన పాత్రను విస్మరించలేము. ఖేదా, బార్డోలిలో ప్రజా సమీకరణ; అహ్మదాబాద్ పురపాలక సంఘం పాలనలో, తదుపరి కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా ఆయన శైలి; బి.ఆర్.అంబేద్కర్ కు రాజ్యాంగ రచనకు ఏర్పాటైన కమిటీ చైర్మన్ గా ఎంపిక చేయడం వంటివి ఆయన అందించిన విశిష్ట సేవల్లో కొన్ని మాత్రమే. సత్యాగ్రహం విజయవంతం అయిన అనంతరం బార్డోలికి చెందిన మహిళలు ఆయనకు సర్దార్ బిరుదు బహూకరించారు.

మైనారిటీలు, గిరిజనులు, మినహాయింపు ప్రాంతాల కమిటీ, ప్రాథమిక హక్కుల కమిటీ, ప్రావిన్షియల్ రాజ్యాంగాల కమిటీలకు చైర్మన్ గా సర్దార్ పటేల్ అత్యంత కీలక పాత్ర పోషించారు. ప్రభుత్వాధికారులకు రాజకీయ జోక్యం నుంచి రక్షణ కల్పించడం, వారికి సంబంధించిన నిబంధనలు, హక్కులకు గ్యారంటీ కల్పించడం వంటివి రాజ్యాంగబద్ధం చేస్తూ రెండు అధికరణాలు ఆమోదింపచేయడంలో ఆయన పోషించిన పాత్ర

**జననం :** అక్టోబర్ 31, 1875
**మరణం:** డిసెంబర్ 15, 1950

అసాధారణమైనది.

సర్దార్ పటేల్ నాయకత్వాన్ని, రాజకీయ చతురతను గాంధీజీ కూడా ప్రశంసించారు. "ప్రణాళికలను సమర్థవంతంగా ఆచరణీయం చేసిన తీరే ఒక నాయకుని నైపుణ్యాలకు గీటురాయి. వల్లభ్ భాయ్ ని తొలిసారి కలిసినప్పుడు ఇంత గంభీరంగా కనిపించే ఈ వ్యక్తి ఎవరు, నేను ఆకాంక్షిస్తున్న న్యాయం ఇతని వల్ల సాధ్యమేనా అని ఆశ్చర్యపోయిన విషయం నేను అంగీకరించి తీరాలి. కాని ఆయన గురించి నేను తెలుసుకుంటున్న కొద్దీ ఆయన సహాయం నేను పొంది తీరవలసిందే అని గుర్తించగలిగాను. ఆయన సహకారమే లేకపోయి ఉంటే ఈ ఉద్యమాన్ని (ఖేదా సత్యాగ్రహం) ఇంత విజయవంతంగా నిర్వహించలేకపోయే వాడినని కూడా అంగీకరించక తప్పదు" అని గాంధీజీ అన్నారు.
" ■

# ఎనిమిది భారతీయ బీచ్ లకు "బ్లూ ఫ్లాగ్" ఎకో లేబుల్



స్వచ్ఛ భారత్ అభియాన్ భారతదేశంపై ప్రపంచ వైఖరిని సంపూర్ణంగా మార్చేసింది. 1986 సంవత్సరం నుంచి 100 దేశాలు నిర్వహిస్తున్న అంతర్జాతీయ కోస్తా ప్రాంతాల స్వచ్ఛత దినోత్సవం సందర్భంగా దేశంలోని ఎనిమిది బీచ్ లకు స్వచ్ఛతకు మారుపేరుగా నిలిచే బ్లూ ఫ్లాగ్ ఎకో లేబుల్ సిఫారసు చేయడమే భారతదేశంలోని లభించిన కొత్త గుర్తింపునకు దర్పణం. భారతదేశంలోని బీచ్ లకు ఈ తరహా గుర్తింపు లభించడం ఇదే ప్రథమం. ఈ గుర్తింపు పొందిన బీచ్ లలో గుజరాత్ లోని శివ్ రాజ్ పూర్, డమన్ & డయ్యూలోని ఘోగోలా, కర్ణాటకలోని కాసర్ కోడ్, పదుబిద్రి; కేరళలోని కప్పడ్ బీచ్, ఆంధ్రప్రదేశ్ లోని ఋషికొండ, ఒడిశాలోని గోల్డెన్, అండమాన్ నికోబార్ లోని రాధానగర్ బీచ్ లు ఉన్నాయి. దేశంలోని బీచ్ లను శుభ్రం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని కేంద్ర పర్యావరణ శాఖ శ్రీ ప్రకాశ్ జవదేకర్ అన్నారు. స్వచ్ఛమైన బీచ్ లే కోస్తా ప్రాంతాల పర్యావరణకు గీటురాళ్లు.




# డొల్ల కంపెనీలపై ఉక్కుపాదం

బోగస్ కంపెనీలను గుర్తించేందుకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం 3,82,581 డొల్ల కంపెనీలను గుర్తించి వాటి గుర్తింపును రద్దు చేసింది. వరుసగా రెండు సంవత్సరాలు, అంతకన్నా పైబడి ఆర్థిక ఫలితాలు ప్రకటించకపోవడాన్ని ఆధారం చేసుకుని ఈ కంపెనీలను గుర్తించారు. కంపెనీల చట్టం, 2013 సెక్షన్ 248, కంపెనీల నిబంధనలు (కంపెనీల రిజిస్టర్ నుంచి కంపెనీల పేర్ల తొలగింపు) నిబంధనలు,2016కి రెండింటికీ అనుగుణంగా చట్టపరంగా చేపట్టవలసిన లాంఛనాలన్నీ పూర్తి చేసిన అనంతరం ఈ కంపెనీల పేర్లు తొలగించారు. చురుకైన వ్యాపార కార్యకలాపాలేవీ నిర్వహించని లేదా గణనీయమైన ఆస్తులున్న కంపెనీలను బోగస్ కంపెనీలుగా పరిగణిస్తారు. ఇలాంటి కంపెనీలను సాధారణంగా పన్ను ఎగవేతలు, మనీ లాండరింగ్ వంటి కార్యకలాపాల నిర్వహణకు, యాజమాన్యాన్ని బహిర్గతం కానీయకుండా ఉండడానికి, బినామీ ఆస్తుల నిర్వహణకు ఉపయోగించుకుంటూ ఉంటారు.

# గ్యాస్ ఆధారిత ఆర్థిక వ్యవస్థతో నీలి జ్వాలల విప్లవం




సబ్ కా సాత్ సబ్ కా వికాస్ కృషిలో భాగంగా దేశాన్ని గ్యాస్ ఆధారిత ఆర్థిక వ్యవస్థగా మార్చడం కోసం ప్రభుత్వం "నీలి జ్వాలల విప్లవానికి" శ్రీకారం చుట్టింది. ఈ దిశగా చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ప్రభుత్వం 28 కోట్ల ఇళ్లకు ఎల్ పిజి కనెక్షన్లు మంజూరు చేసింది. 5 కోట్ల ఇళ్లకు పిఎన్ జి కనెక్షన్లు అందించే ప్రణాళికలు అమలులో ఉన్నాయి. గత 6 సంవత్సరాల కాలంలో దేశంలో సిఎన్ జి స్టేషన్ల సంఖ్య 947 నుంచి 2300కి పెరిగింది. ఈ రోజున 400 పైగా జిల్లాలకు సిటీగ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సిజిడి) విస్తరించింది. 11వ విడత సిజిడి బిడ్డింగ్ నిర్వహించేందుకు కూడా పెట్రోలియం, సహజ వాయువుల నియంత్రణ సంస్థ (పిఎన్ జిఆర్ బి) ఏర్పాట్లు చేస్తోంది. ఈ దశలో మరో 50 నుంచి 100 జిల్లాలకు స్వచ్ఛ ఇంధనం అందుతుంది. ఇందుకోసం 17,000 కిలోమీటర్ల నిడివి గల పైప్ లైన్ నిర్మిస్తున్నట్టు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ తెలియజేశారు.

## ఢిల్లీ ఎన్.సి.ఆర్ లో వాయుకాలుష్యం తగ్గించేందుకు పిఎంఒ యాజమాన్యంలోని ప్యానెల్ కార్యాచరణ

శీతాకాలం, పంటల కోత సమయంలో జాతీయ రాజధాని ప్రాంతంలో (ఎన్.సి.ఆర్) వాయు కాలుష్యాన్ని తగ్గించడం లక్ష్యంగా ప్రధానమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి డాక్టర్ పికె మిశ్రా నాయకత్వంలో జాతీయ రాజధాని ప్రాంతంలో వాయు నాణ్యత మెరుగుదలకు ఒక అత్యున్నత స్థాయి టాస్క్ ఫోర్స్ ఏర్పాటయింది. వాతావరణ వ్యర్థాలను నిర్మూలించడంతో పాటు, వ్యర్థాల ఆధారంగా విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు, ఇంధన ప్లాంట్లను భారతీయ రిజర్వు బ్యాంక్ ప్రాధాన్యతా రుణాలకు అర్హత గలవిగా గుర్తించింది. దీనికి అనుగుణంగా ఇలాంటి యూనిట్లు త్వరితంగా ఏర్పాటు చేసేందుకు అవసరమైన కార్యాచరణ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఉమ్మడిగా చేపట్టాయి. అలాగే ఈ టాస్క్ ఫోర్స్ వాయు కాలుష్యానికి ప్రధాన కారణాలను, నిర్మూలనకు చేపట్టిన చర్యలను, రాష్ట్రప్రభుత్వాలు, వివిధ మంత్రిత్వ శాఖలు సాధించిన పురోగతిని సమీక్షించింది. గత రెండు సంవత్సరాల కాలంలో వ్యవసాయ వ్యర్థాల దగ్ధం సంఘటనలు 50 శాతం మేరకు తగ్గించడాన్ని ప్రశంసించింది. అలాగే మంచి వాయు నాణ్యత సూచిలు (ఎక్యుఐ) అధిక సంఖ్యలో నిర్వహించాల్సిన అవసరం తగ్గడాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంది. దీనికి తోడు పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలు పంటల వ్యర్థాల దగ్ధం సంఘటనలు తగ్గించడానికి చేపట్టిన చర్యలు, కార్యాచరణను సమూలంగా తనిఖీ చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో పంటల వ్యర్థాల నిర్వహణ యంత్ర పరికరాల వినియోగం, అందుబాటును కూడా సమీక్షించింది.



## దేశీయ తయారీకి ఉత్తేజం ఒడిఒపి





దేశంలోని వివిధ జిల్లాల పూర్తి సామర్థ్యాలను వినియోగంలోకి తీసుకురావడం లక్ష్యంగా చేపట్టిన ఒక జిల్లా ఒకే ఉత్పత్తి (ఒడిఓపి) సరైన దిశలో సాగుతున్న కార్యక్రమంగా గుర్తింపు పొందింది. ఆర్థిక వృద్ధికి బాటలు వేయడంతో పాటు ఉపాధి కల్పన, గ్రామీణ ఔత్సాహిక పారిశ్రామికులకు ప్రోత్సాహం కల్పించడం, ఆత్మ నిర్భర్ భారత్ లక్ష్యం సాకారం చేయడంలో ఒడిఓపి చక్కని పరివర్తన తీసుకురాగలిగింది. విదేశీ వాణిజ్య డైరెక్టరేట్ జనరల్ (డి.జి.ఎఫ్.టి) సహకారంతో కేంద్ర వాణిజ్య శాఖ ఒడిఓపి చేపట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీలను ప్రోత్సహిస్తోంది. ప్రతీ ఒక్క జిల్లాకు గల ఉత్పత్తి, ఎగుమతి సామర్థ్యం ఆధారంగా వాటిని ఎగుమతి కేంద్రాలుగా మార్చడం, ఆయా ఉత్పత్తుల ఎగుమతుల్లో లోటుపాట్లను సరిదిద్దడం, స్థానిక ఎగుమతులను ప్రోత్సహించడం, తయారీ సంస్థల స్థాయిలో తయారీని ప్రోత్సహించడం, ఎగుమతులకు ప్రోత్సాహం కల్పించడం కోసం వెలుపలి దేశాలకు చెందిన కొనుగోలుదారులను గుర్తించడం, తయారీ, సేవల రంగాలను ఉత్తేజితం చేసి ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం దీని లక్ష్యాలు.

## విద్యుత్ వాహనాలకు భారీ మద్దతు

శిలాజ ఇంధనాలపై ఆధారనీయత, వాహన కాలుష్యం తగ్గించడం కోసం ఫేమ్ భారత్ పథకం రెండో దశలో భాగంగా కేంద్ర ప్రభుత్వం మహారాష్ట్ర, గోవా, గుజరాత్, చండీగఢ్ లలో 670 ఎలక్ట్రిక్ బస్సులకు, మధ్యప్రదేశ్, తమిళనాడు, కేరళ, గుజరాత్, పోర్ట్ బ్లెయిర్ లలో 241 చార్జింగ్ స్టేషన్లకు అనుమతులు మంజూరు చేసింది. 2019 మార్చి 31వ తేదీతో ముగిసిన తొలి దశలో ప్రభుత్వం రూ.359 కోట్ల విలువ గల డిమాండు ఇన్సెంటివ్ లను 2,80,987 హైబ్రిడ్, విద్యుత్ వాహనాలకు అందించింది. అంతే కాదు, భారీ పరిశ్రమల శాఖ (డిహెచ్ఐ) వివిధ నగరాల్లో రూ.280 కోట్ల వ్యయంతో 425 ఎలక్ట్రిక్, హైబ్రిడ్ బస్సులను మంజూరు చేసింది. తొలి దశలో భాగంగా బెంగళూరు, చండీగఢ్, జైపూర్, ఎన్ సిఆర్ లలో రూ.43 కోట్లతో ఏర్పాటు చేయతలపెట్టిన 520 చార్జింగ్ స్టేషన్లకు కూడా అనుమతి ఇచ్చింది.





# అమృత్: నగరాలకు 'జీవం'

**దేశంలోని భిన్న ప్రాంతాలకు చెందిన 500 నగరాల్లో చేపట్టిన ఈ పథకం నగరవాసుల జీవితం సౌకర్యవంతం చేయాలన్న లక్ష్యాన్ని సాధించింది.**

ప్రభుత్వం ప్రతీ ఒక్క సవాలునూ ఒక అవకాశంగా మలుచుకుంటోంది. పట్టణ ప్రాంతాలు వేగంగా విస్తరించడంవల్ల నీటి సరఫరా, మురుగు జలాల నిర్వహణ, డ్రైనేజి వ్యవస్థ, రవాణా వంటి ఎన్నో సవాళ్ళను ఎదుర్కోవలసివస్తోంది. ప్రతీ ఒక్క సమస్యకు దీర్ఘకాలిక దృక్పథంతో ప్రణాళికలు రూపొందించే ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2015 జూన్ 25వ తేదీన అటల్ మిషన్ ఫర్ రీ జువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ ఫర్మేషన్ ను (అమృత్) ప్రారంభించారు. పట్టణ జనాభాలో 60 శాతం మంది నివసించే 500 నగరాల్లో ఈ పథకాన్ని అమలుచేశారు.

ఈ పథకం ప్రారంభించిన ఐదేళ్ల అనంతరం ఇప్పుడు చూస్తే మధ్యప్రదేశ్ లోని సెహోర్ లేదా వడోదర నగరాల్లో నీటి సరఫరా ప్రాజెక్టులు; విజయవాడ లేదా కోచిల్లో ఎల్ఇడి లైట్లు ప్రభుత్వ దూరదృష్టిని వాస్తవంగా మార్చి ఎన్నో ప్రశంసలు కురిపిస్తున్నాయి. ఇప్పటి వరకు 67 లక్షల ఎల్ఇడి వీధి దీపాల ఏర్పాటు పూర్తయింది. వీటి వల్ల 147 కోట్ల యూనిట్ల విద్యుత్ ఆదా కావడంతో పాటు 12 లక్షల టన్నుల మేరకు కార్బన్ వ్యర్థాలు తగ్గించడం జరిగింది.

అమృత్ లో మరో ప్రధాన కార్యక్రమం అయిన జల్ జీవన్ మిషన్ కింద దేశవ్యాప్తంగా 2 కోట్ల నీటి కనెక్షన్లు అందించారు. రోజువారీ లక్షకి పైగా టాప్ వాటర్ కనెక్షన్లు ఇస్తున్నారు. పరిశుభ్రమైన నీరు పేదల జీవితాలను మెరుగుపరచడమే కాకుండా ఎన్నో వ్యాధుల నుంచి వారికి రక్షణ కల్పిస్తుంది. ఆత్మనిర్భర్ భారత్ కు కొత్త ఉత్తేజం కల్పించాలంటే నగరాలను ప్రస్తుత అవసరాలకే కాకుండా భవిష్యత్ లో ఏర్పడబోయే డిమాండ్లకు దీటుగా సిద్ధం చేయడం అత్యంత ప్రధానమని ఎప్పుడూ ప్రధాన మంత్రి చెబుతూ ఉంటారు. ఈ మౌలికమైన ఆలోచనతోనే అమృత్ కార్యక్రమం నగరాల్లో కనీస వసతుల అభివృద్ధికి పెద్ద పీట వేసింది. పట్టణీకరణకు పెద్ద మద్దతుదారైన

# సాధించిన మైలురాళ్లు

జూన్ 25,, 2020 నాడు ఈ పథకం ఐదో వార్షికోత్సవం జరిగింది. ఈ పథకం ఆశించిన ఫలితాలు అందించిందని కేంద్ర గృహనిర్మాణం, పట్టణాభివృద్ధి శాఖల సహాయమంత్రి శ్రీ హర్ దీప్ సింగ్ పురి చెప్పారు.





- ఎంపిక చేసిన 500 నగరాల్లో 79 లక్షల ఇళ్లకు నీటి కనెక్షన్లు, 45 లక్షల ఇళ్లకు నీటి పారుదల కనెక్షన్లు కల్పించారు
- మురికివాడలు, అల్పాదాయ వర్గాలు నివశించే ప్రాంతాల్లో కూడా కనెక్షన్లు ఇస్తున్నారు. ఈ పథకానికి కేటాయించిన రూ.1 లక్ష కోట్ల మొత్తంలో రూ.77,640 కోట్ల విలువ గల రాష్ట్ర వార్షిక ప్రణాళికలకు (సాప్ లు) ఆమోదం తెలుపగా రూ.75,829 కోట్ల విలువ గల ప్రాజెక్టులు అమలులో ఉన్నాయి
- రూ.10,654 కోట్ల విలువ గల ప్రాజెక్టులు పూర్తి కాగా మరో రూ.65,175 కోట్ల విలువ గల ప్రాజెక్టులు త్వరితగతిన అమలు జరుగుతున్నాయి.
- మంచినీటి సరఫరాలకు ఈ కార్యక్రమంలో అగ్రప్రాధాన్యం ఇచ్చారు. రూ.39,011 కోట్లు మంచినీటి సరఫరా ప్రాజెక్టులకు, రూ.32,546 కోట్లతో నీటి పారుదల, సెప్టేజి ప్రాజెక్టులకు కేటాయించారు.

**అమృత్ గురించి:** నగరాల్లో అందరికీ మంచి నీటి సరఫరా, మురుగునీటి పారుదల వసతులకు పైకప్పులు వేయడం, మురుగునీటి శుద్ధి గణనీయంగా మెరుగుపరచడం, సెప్టిక్ టాంకుల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి వాటి సామర్థ్యం పెంచడం, వరదనీటి నిర్వహణ, పట్టణ రవాణాలో మోటారు వాడకాన్ని తగ్గించడం, హరిత ప్రాంతాలు, పార్కుల అభివృద్ధి ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలు. పట్టణ జనాభాలో 60 శాతానికి పై బడిన ప్రజలు నివశించే 500 నగరాలను ఎంపిక చేసి ఈ కార్యక్రమం అమలుపరిచారు.

**అమృత్ లో అంతర్భాగాలు :** సామర్థ్య నిర్మాణం, అమలులో సంస్కరణలు, నీటి సరఫరా, మురుగునీరు/ సెప్టేజ్ నిర్వహణ, వరద నీటి నిర్వహణ, పట్టణ రవాణా, హరిత ప్రాంతాలు, పార్కుల అభివృద్ధి ఇందులో ప్రధాన అంతర్భాగాలు. పట్టణ స్థానిక సంస్థలు (యుఎల్ బి) భౌతిక మౌలిక వసతులకు చెందిన కొన్నైనా స్మార్ట్ ఫీచర్లను ప్రణాళిక రూపకల్పన సమయంలో చేర్చాలన్నది దీని లక్ష్యం.

## స్పష్టమైన ఫలితాలు

- గతంలో ఇళ్లకు సరఫరా చేసే నీరు తాగేందుకు అనుకూలంగా ఉండేది కాదని, ఆ నీటి వల్ల తరచు మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడేవని మధ్యప్రదేశ్ లోని రేవాకు చెందిన రత్నా సోనీ అన్నారు. ఇప్పుడు ఈ ప్రాజెక్టుతో నీటి నాణ్యత పెరిగిన కారణంగా తమ ప్రాంతంలో మంచినీటి సమస్య తీరిపోయిందని ఆమె చెప్పారు.
- ఒకప్పుడు చెత్తాచెదారం గుమ్మరించేందుకు ఉపయోగించిన ప్రదేశంలో నగరపాలక సంస్థ ఒక అందమైన గార్డెన్ ఏర్పాటు చేసిందని నవీ ముంబైకి చెందిన సంజయ్ జోషి చెప్పారు.

- ఎల్ఇడి లైట్లతో వీధి దీపాల మార్పిడి
  లక్ష్యం : 97,93,386
  మార్చినవి : 62,78,571
- సామర్థ్యాల నిర్మాణం
  లక్ష్యం : 45,000
  శిక్షణ ఇచ్చిన వారు : 52,327
- నీటి పంపుల ఎనర్జీ ఆడిట్
  ఎంఓయులపై సంతకం : 446 నగరాలు

ఆడిట్ పూర్తయినవి :
358 నగరాలు

- నగరాల క్రెడిట్ రేటింగ్
  ఆమోదించినవి: 485
  పూర్తయినవి: 468
- భవనాలకు ఆన్ లైన్ లోనే పర్మిషన్లు ఇచ్చే వ్యవస్థ (ఒబిపిఎస్). ఢిల్లీ, ముంబైల్లో అమలు
- 439 అమృత్ నగరాల్లో అమలు.

బాబా సాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ మాటలను ఉటంకిస్తూ అంబేద్కర్ ఏ నాడూ పట్టణీకరణను ఒక సమస్యగా చూడలేదని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. నిరుపేదలు కూడా అవకాశాలు అందుకోగల, వారి జీవితాల మెరుగుదలకు మార్గాలు తెరిచే ప్రాంతాలుగా ఆయన నగరాలను ప్రదేశాలుగా పట్టణాలను ఆయన ఊహించారని ప్రధానమంత్రి చెప్పారు. "ప్రతీ ఒక్కరూ ప్రత్యేకించి మన యువత పురోగమనానికి సరికొత్త, అపరిమితమైన అవకాశాలను అందించేవిగా పట్టణాలుండాలి. ప్రతీ ఒక్క కుటుంబం సంపన్నంగా ఆనందమయంగా జీవనం సాగించగలిగేవిగా నగరాలు మారాలి. పేదలు, దళితులు, వెనుకబడిన వర్గాల వారు, మహిళలు... ప్రతీ ఒక్కరూ గౌరవనీయమైన జీవనం సాగించగలిగే విధంగా పట్టణాలు కొత్త రూపు సంతరించుకోవాలి" అని ప్రధానమంత్రి అన్నారు.

పూర్తి ప్రసంగం కోసం
ఈ క్యుఆర్ కోడ్ స్కాన్ చేయండి




# నక్సల్ ప్రాంతాల్లో అభివృద్ధి పథం

**మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో మూడు ప్రధాన వంతెనలను ప్రారంభించడం, రెండు రహదారి అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టడంతో,.. నక్సల్ప్ ప్రాబల్యం కలిగిన ఈ ప్రాంతం ఇపుడు అభివృద్ధి పథంలో సాగుతూ కొత్తయుగం కోసం సన్నద్ధమవుతోంది.**


దేశంలో నక్సల్ ప్రాబల్యం గల వెనుకబడిన ప్రాంతాల్లో అభివృద్ధి పనులను ప్రభుత్వం మరింత వేగవంతం చేసింది. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' అనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంది. 'ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన' కింద చేపట్టిన పలు ప్రాజెక్టులతో పాటుగా, రహదారుల, వంతెనల అనుసంధానం కోసం కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ పలు చర్యలు తీసుకుంది. ఫలితంగా, దేశంలో రహదారుల నిర్మాణం, ఇదివరకెన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో వేగవంతమైంది. 2014 కంటే ముందు కాలంతో పోల్చితే రహదారుల నిర్మాణ వేగం రెండు రెట్లు పెరిగింది.

మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో మూడు ప్రధాన వంతెనలను, రెండు రహదారి అభివృద్ధి ప్రాజెక్టులను కేంద్ర రోడ్డు రవాణా, రహదారులు శాఖ మంత్రి నితిన్ గడ్కరీ,. 2020 ఆగస్టు 30న వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రారంభించారు.

నిజామాబాద్-జగదల్ పూర్ రోడ్డు (63వ జాతీయ రహదారి)లో ప్రాణహిత నదిపై రూ. 168 కోట్లతో నిర్మించిన 855మీటర్ల పొడవైన వంతెనను ఆయన ప్రారంభించారు. అలాగే, నిజామాబాద్-జగదల్ పూర్ రోడ్డులో పాతగూడెం వద్ద ఇంద్రావతి నదిపై రూ. 248 కోట్లతో నిర్మించిన 630 మీటర్ల పొడవైన వంతెనను ప్రారంభించారు. బేజూర్ పల్లి-అహేరీ రోడ్డు మధ్య లంకచేన్ వద్ద 30 మీటర్ల నిడివితో హైలెవెల్ వంతెనను కూడా గడ్కరీ ప్రారంభించారు.

గడ్కరీ ప్రారంభించిన ఇతర ప్రాజెక్టుల్లో బేజూర్ పల్లి- అహేరీ రోడ్డు అభివృద్ధి పథకం కూడా ఉంది. 275వ రాష్ట్ర రహదారి అయిన ఈ రోడ్డును, వాత్రా-మోయాబిన్ పేట ప్రాంతాల మధ్య, అలాగే గరాంజీ-పుస్తోలా మధ్య అభివృద్ధి చేస్తున్నారు.

ఈ కొత్త ప్రాజెక్టుల ప్రారంభంతో గడ్చిరోలి జిల్లాలో



“మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సంబంధించిన పనుల పరిమాణం, పనుల వేగం, గతంలో కనీవినీ ఎరుగని రీతిలో ఉన్నాయి. 2014కు ముందు కాలంతో పోల్చితే ఈ రోజున రెట్టింపు వేగంతో రహదారుల నిర్మాణం సాగుతోంది. అలాగే, రహదారుల నిర్మాణంపై వ్యయం కూడా ఇపుడు ఐదు రెట్లు ఎక్కువగా ఉంటోంది. రాబోయే నాలుగైదేళ్లలో మౌలిక సదుపాయాలపై రూ. 110 కోట్లకు పైగా ఖర్చు చేయబోన్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.”

**-ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**

## రోడ్ల నిర్మాణంపై సంవత్సరాలవారీ సమాచారం

| | |
|---|---|
| 2013-14 | 4,260 |
| 2014-15 | 4,410 |
| 2015-16 | 6,061 |
| 2016-17 | 8,231 |
| 2017-18 | 9,829 |
| 2018-19 | 10,855 |
| 2019-20 | 10,337 |

**నక్సల్ ప్రభావిత రాష్ట్రాలు:** ఛత్తీస్ గఢ్, జార్ఖండ్, మహారాష్ట్ర, బీహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో నక్సల్ కార్యకలాపాల ప్రభావం ఉంది. 2019లో 670 వరకూ నక్సల్స్ వల్ల హింసాత్మక సంఘటనలు జరిగాయి. 150 మంది పౌరులు, 52 మంది భద్రతా దళ సిబ్బంది, 145 మంది నక్సల్స్ మరణించారు. 1,267మంది నక్సల్స్ పట్టుబడ్డారు.

### ఇప్పటివరకూ నిర్మించిన రహదారులు (కిలోమీటర్లలో)

| | |
|---|---|
| జాతీయ రహదారులు | 1,32,500 |
| రాష్ట్ర రహదారులు | 1,56,694 |
| ఇతర రహదారులు | 56,08,477 |
| రహదారుల మొత్తం నిడివి | 58,97,671 |

జాతీయ రహదారి పొడవు 54 కిలో మీటర్ల నుంచి 647 కిలో మీటర్లకు పెరిగింది.

ఇంతేకాక, గడ్చిరోలి జిల్లాలో రూ. 1,740 కోట్ల వ్యయంతో 541 కిలో మీటర్ల నిడివితో 44 వరకూ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడానికి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. “నక్సల్ ప్రాబల్యం కలిగిన గడ్చిరోలి వంటి జిల్లాల్లో మారుమూల ప్రాంతాలకు తారు రోడ్ల వ్యవస్థ అమలులోకి వస్తే, ఆ ప్రాంతంలో సామాజిక, ఆర్థిక అభివృద్ధి అవకాశాలు మెరుగుపడతాయి. రానున్న రెండేళ్లలో ఈ జిల్లా బహుముఖంగా రూపాంతరం చెందే అవకాశం ఉంది.” అని గడ్కరీ అన్నారు.

**నక్సల్ భయం పోగొట్టే పోలీసు పోస్ట్**

నక్సల్స్ ముప్పు ఉన్నప్పటికీ గడ్చిరోలిలో వంతెనల నిర్మాణం పూర్తి చేసినందుకు ఇంజినీర్లను, కాంట్రాక్టర్లను గడ్కరీ అభినందించారు. అప్పట్లో యుద్ధంలాంటి పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో అక్కడ పోలీస్ పోస్ట్ ను ఏర్పాటు చేయాల్సి వచ్చిందన్నారు. వైన్ గంగా, బందియా, పెరికోట, పెరిమిల్లి నదులపై నాలుగు ప్రధాన వంతెనల నిర్మాణానికి కూడా గడ్కరీ శంకుస్థాపన చేశారు. గడ్చిరోలి జిల్లా సామాజిక ఆర్థికాభివృద్ధికి కీలకమైన ఈ వంతెనలు ఈ ప్రాంతంలో ప్రజల రాకపోకలకు, ప్రయాణ సౌకర్యాలను పెరుగుపరచడానికి దోహదపడతాయన్నారు.


**కోవిడ్-19 సమయంలో లక్ష్యాన్ని మించి 400 కిలో మీటర్ల అదనపు రోడ్ల నిర్మాణం**

కరోనా వైరస్ మహమ్మారి వ్యాప్తి సమయంలో కూడా రహదారి నిర్మాణం రికార్డు స్థాయిలో సాగింది. లక్ష్యాన్నిసాధించడమే కాక, అదనంగా 400 కిలో మీటర్ల మేర రహదారుల నిర్మాణం జరిగింది. ఏప్రిల్, ఆగస్టు మధ్య కాలంలో పెద్ద సంఖ్యలో కూలీలు వలస వెళ్లారు. దీంతో, రహదారుల ప్రాజెక్టులు నిలిచిపోవడమో, ఆగిపోవడమో జరుగుతుందన్న ఆందోళన కూడా వ్యక్తమైంది. అయితే, రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ సరైన నిర్వహణ సామర్థ్యంతో పని చేసి, సన్నద్ధతతో వ్యవహరించడంతో లక్ష్యంగా నిర్దేశించుకున్న 2,700 కిలో మీటర్లు మాత్రమేకాక, అంతకు మించి 400 కిలో మీటర్ల నిడివితో అదనంగా రహదారుల నిర్మాణం సాధ్యమైంది. ఇటీవల ఒక కార్యక్రమంలో కేంద్ర మంత్రి గడ్కరీ మాట్లాడుతూ, కరోనా వైరస్ వ్యాప్తి ఉన్నప్పటికీ, రోడ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం కొనసాగించిందన్నారు. కాంట్రాక్టులు వేగంగా ఇవ్వడం, రహదారుల సత్వర నిర్మాణానికి దోహదపడిందన్నారు.





# కొత్త శిఖరాలకు ఎదిగేందుకు నైపుణ్యాలలో శిక్షణ

యువతను ఉపయోగరమైన వనరుగా మార్చుకునేందుకు వారికి అవసరమైన నైపుణ్యాలు బోధించడం అవసరం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2015, జూలై 15న స్కిల్ భారత్ పథకం ప్రారంభించినపుడు ఒక లక్ష్యం నిర్దేశించుకున్నారు. దేశ పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని యువతను నైపుణ్యవంతంగా, సొంతంగా జీవనోపాధిని సమకూర్చుకునేంతగా, ఆత్మవిశ్వాసంతో ఉండేలా తీర్చిదిద్దడమే ఈ పథకం లక్ష్యం. ఈ పథకం ద్వారా గత ఐదేళ్లలో 5.52కోట్ల మంది దాకా యువజనులు నైపుణ్యాలను సముపార్జించుకున్నారు.


ఐజాజ్ అహ్మద్ దార్


ఆయన్ ఘోష్

స్కిల్ భారత్ పథకం ద్వారా, జమ్ము కాశ్మీర్ బద్గాం జిల్లాలో మారుమూల ప్రాంతానికి చెందిన ఐజాజ్ అహ్మద్ దార్, పశ్చిమ బెంగాల్ లోని ఆయన్ ఘోష్ తమ కలలను సాకారం చేసుకున్నారు. హయ్యర్ సెండరీ స్థాయిలో చదవు ముగించిన ఐజాజ్ ఆ తర్వాత కూడా ఉద్యోగం లేక నిస్సహాయంగానే ఉండిపోయాడు. తన స్నేహితుల్లో ఒకరు ఇచ్చిన సలహాపై, బద్గాంలోని ప్రధానమంత్రి కౌశల్ కేంద్ర (పి.ఎం.కె.కె.)లో, ఆతిథ్య రంగంలోని ఫ్రంట్ ఆఫీస్ అసోసియేట్ కోర్సులో చేరాడు.



## కౌశల్ భారత్ కుశాల్ భారత్ పథకానికి ఏడు అంచెల మార్గదర్శిని

తగిన నైపుణ్యాలు ఉన్నా, నైపుణ్యాలకు సర్టిఫికెట్ల రూపంలో తగిన గుర్తింపు, సరైన శిక్షణ లేక ఇబ్బందులు పడుతున్న పేదలకు, అవకాశాలకు నోచుకోని నిస్సహాయులైన యువతకు అండగా నిలవడమే లక్ష్యంగా కౌశల్ భారత్, కుశాల్ భారత్ పథకాన్ని రూపొందించారు. వారి ఉద్యోగార్హతకు అవసరమైన శిక్షణను, సర్టిఫికేషన్ సదుపాయాన్ని ఈ పథకం అందిస్తుంది.



యువత నైపుణ్యాలను మెరుగుపరచడానికే కాకుండా, వారికి అప్పటికే ఉన్న నైపుణ్యాలను మరింత సుసంపన్నం చేసుకోవడానికి కూడా ఈ పథకం దోహదపడుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నైపుణ్యాభివృద్ధి పథకం ప్రారంభించినపుడే స్పష్టంగా ప్రకటించారు. గత ఐదేళ్లలో ఐదు కోట్ల మందికి పైగా యువజనులు ఈ పథకం కింద శిక్షణ పొందారు. ఈ పథకం కింద 34లక్షల మందికి రుణాలు అందించారు.

స్కిల్ భారత్ పథకంలో భాగంగానే కౌశల్ వికాస్ యోజనను ప్రధానమంత్రి ప్రారంభించారు. శిక్షణ ఖర్చులు కూడా భరించలేని యువజనులకు ప్రయోజనం అందించడమే ఈ పథకం లక్ష్యం.

Skill India
कौशल भारत - कुशल भारत

దరఖాస్తుదారుడు తన పేరును నమోదు చేసుకున్న అనంతరం, 40 సాంకేతిక రంగాలనుంచి తాను శిక్షణ పొందదలచిన రంగాన్ని ఎంపిక చేసుకోవలసి ఉంటుంది. శిక్షణ ప్రక్రియ ముగిసిన అనంతరం అతనికి సర్టిఫికెట్ మంజూరవుతుంది. .

నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహిక వృత్తి తత్వంకోసం ఒక మంత్రిత్వ శాఖను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పథకాలను సజావుగా అమలు జరిగేలా ఇతర మంత్రిత్వ శాఖలతో సమన్వయంతో ఈ మంత్రిత్వ శాఖ పనిచేస్తుంది.

**స్కిల్ భారత్:** జాతీయ నైపుణ్యాభివృద్ధి ప్రాధికార సంస్థ, జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ, శిక్షణా వ్యవహారాల్ డైరెక్టర్ జనరల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అమలు జరుగుతుంది. రాష్ట్రాల్లో కూడా ఇదే తరహాలో కార్యక్రమం అమలవుతుంది.

స్కిల్ భారత్ పథకం కింద ప్రయోజనాలు పొందగోరుతున్న అభ్యర్థులు తమ పేర్లను http://pmkvyofficial.org అనే పోర్టల్ లో నమోదు చేసుకోవాలి. తమ పూర్తి వివరాలను అందులో పొందుపరచాలి.

### ఐదేళ్లలో ఇవీ మైలురాళ్లు...

- 2014వ సంవత్సరంలో దేశంలో 10,750 పారిశ్రామిక శిక్షణా సంస్థలు (ఐ.టి.ఐ.లు) ఉన్నాయి. గత ఐదేళ్లలోనే దాదాపు ఐదు వేల ఐ.టి.ఐ.లు మొదలయ్యాయి. ఈ ఐ.టి.ఐ.లలో నమోదైన వారి సంఖ్య గత ఐదేళ్లలో 27.56 లక్షలకు పెరిగింది. ఐ.టి.ఐ.ల సామర్థ్యాన్ని కూడా 34.63 లక్షలకు పెంచారు. అంటే, 2015కల్లా సామర్థ్యం ఏకంగా 85.5శాతం పెరిగింది.
- 2014లో దేశంలో 70 లక్షల మంది శిక్షణ, సర్టిఫికెట్లు పొందిన యువజనులు ఉన్నారు. ఇపుడు ప్రతి ఏడాదీ దాదాపు కోటి మంది యువత స్కిల్ భారత్ పథకంలో చేరుతూ ఉన్నారు. గత ఐదేళ్ల కాలంలోనే ఐదు కోట్ల మందికి పైగా యువత ఇలా శిక్షణ పొందారు.

అయితే, పి.ఎం.కె.కె.లో కుట్టు మిషన్ ఆపరేటర్ గా అతను చేరడం కావడం అతని నైపుణ్యాలను ఎంతగానో పెంపొందించింది. అతనిలో ఆత్మవిశ్వాసం కూడా పెరిగింది. శారీరకంగా తనకున్న పరిమితులను అధిగమించేలా అతనికి శిక్షకులు తగిన తర్ఫీదు ఇచ్చారు. ఈ రోజున "ఫ్రాంటియర్ ప్రొటెక్టివ్ వేర్ ప్రైవేట్ లిమిటెడ్" అనే సంస్థలో అతను పనిచేస్తున్నాడు. మంచి జీతం కూడా సంపాదించుకుంటూ ఉన్నాడు. కేరళ రాష్ట్రం, కన్నూర్ జిల్లాకు చెందిన అజేశ్, ఢిల్లీకి చెందిన ప్రియాంక కూడా ఇలాంటి విజయాలే సాధించారు.

## ఐదు కేటగిరీల్లో 92మందికి నైపుణ్య అవార్డులు

**'యువత తమ నైపుణ్యాలకు కొత్త రూపును సంతరింప జేసుకుని భారతీయ స్వావలంబన శక్తిగా పరివర్తన చెందాలి'**



కౌశలాచార్య సమాదార్ 2020 (కౌశలాచార్య అవార్డుల ప్రదానం) సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన ప్రబోధం ద్వారా నైపుణ్యాభివృద్ధి ప్రాముఖ్యత ఎంతో మనకు అర్థమవుతుంది. ఆ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, "ప్రపంచంలో డిమాండుకు దీటైన శ్రమశక్తిని సృష్టించడమే ప్రభుత్వ నైపుణ్యాభృద్ధి అజెండా. దీన్ని సాకారం చేసుకునేందుకుగాను, బలమైన నైపుణ్యాభివృద్ధి వ్యవస్థ ఏర్పాటుకు దోహదపడేలా పలు చర్యలు తీసుకున్నాం." అని అన్నారు. , "ఆత్మనిర్భర్ భారత్ పథకం కింద యావద్దేశం కలసికట్టుగా ఒక్కటైంది. మారుతున్న కాలంలో మనుగడ సాగిస్తున్నాం కాబట్టి మార్పునకు తగినట్టుగా ప్రతి భారతీయుడూ స్వావలంబన సాధించేందుకు కూడా ఇదే తగిన తరుణం." అని నరేంద్ర మోదీ ఉద్బోధించారు.

- **కౌశలాచార్య అవార్డు :** : నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రతి ఏడాదీ,.. కౌశలాచార్య సమాదార్ పేరిట అవార్డులు ప్రదానం చేస్తుంది.
- ఈ ఏడాది నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ అందించిన 92మంది శిక్షకులను 5 విభిన్న కేటగిరీల కింద సత్కరించారు.
- ఔత్సాహిక వృత్తి శిక్షణ కేటగిరీ కింద ముగ్గురు శిక్షకులకు అవార్డులు ప్రదానం చేశారు. జన శిక్షణ్ సంస్థాన్ కింద 15మందికి పురస్కారాలు అందించారు. స్వల్పకాలిక శిక్షణా కేటగిరీ కింద 14మంది ట్రెయినర్లకు, దీర్ఘకాలిక శిక్షణా కేటగిరీ కింద 44మందికి, వారితో పాటు 15మంది కార్పొరేట్లకు అవార్డులు ప్రదానం చేశారు.

కౌశలాచార్య అవార్డుల ప్రదాన కార్యక్రమంలో ప్రధానమంత్రి చేసిన పూర్తి ప్రసంగంకోసం క్యు.ఆర్. కోడ్ ను స్కాన్ చేయండి.

## ఐదేళ్ల స్కిల్ భారత్

- గత ఐదేళ్లలో దాదాపు 5,00 మంది కొత్త పారిశ్రామిక శిక్షణా సంస్థలను (ఐ.టి.ఐ.లను) ఏర్పాటు చేశారు. వాటిలో కోటిమందికి పైగా యువత శిక్షణ పొందుతూ ఉన్నారు.
- 723 ప్రధాన మంత్రి నైపుణ్య కేంద్రాలతోపాటుగా, 33 జాతీయ శిక్షణా సంస్థలను ప్రారంభించారు. ఈ పథకంలో మైక్రోసాఫ్ట్, ఐ.బి.ఎం., అడోబ్, నాస్కామ్ వంటి సంస్థలకు ప్రమేయం కల్పించారు.
- అంతర్జాతీయ నైపుణ్య పోటీల్లో భారతదేశం పాల్గొనేలా తగిన చర్యలు తీసుకున్నారు. నైపుణ్యం సాధించిన ఉద్యోగార్థులు శాశ్వత ఉద్యోగం పొందేలా తగిన సహాయం అందించేందుకు ఆత్మ నిర్భర్ స్కిల్డ్ ఎంప్లాయీ, ఎంప్లాయర్ మ్యాపింగ్ (ఎ.ఎస్.ఇ.ఇ.ఎం.) పేరిట ఒక పోర్టల్ ను ఏర్పాటు చేశారు.
- 2019లో జరిగిన ప్రపంచ నైపుణ్యాల పోటీలో భారతదేశం 13వ స్థానానికి ఎదిగింది. 2017లో జరిగిన పోటీలో భారత్ 29వ స్థానంలోనే ఉండేది.


### కోవిడ్ సంక్షోభంలో వరం

- జాతీయ ప్రయోజనాల కోసం ఈ శిక్షణా సంస్థలు, ఐ.టి.ఐ.లు ఎన్నో సేవలందించాయి. కరోనా సంక్షోభ సమయంలో ఆటోమేటిక్ శానిటైజింగ్ మెషీన్ల రూపకల్పన, వాటి తయారీ, ఫేస్ మాస్కులు, పి.పి.ఇ. కిట్ల తయారీ, డాక్టర్లకు సాయపడే రోబోల తయారీ వంటి పనులను ఇవి నిర్వర్తించాయి.
- ఆరోగ్య మంత్రిత్వ శాఖ అందించిన క్రియాశీలకమైన సహకారంతో లక్షా 75వేల మంది ఆరోగ్య రంగ నిపుణులతో ఒక డాటా బేస్ ను ఏర్పాటు చేశారు.

అయితే, పి.ఎం.కె.కె.లో కుట్టు మిషన్ ఆపరేటర్ గా అతను చేరడం కావడం అతని నైపుణ్యాలను ఎంతగానో పెంపొందించింది. అతనిలో ఆత్మవిశ్వాసం కూడా పెరిగింది. శారీరకంగా తనకున్న పరిమితులను అధిగమించేలా అతనికి శిక్షకులు తగిన తర్ఫీదు ఇచ్చారు. ఈ రోజున "ఫ్రాంటియర్ ప్రొటెక్టివ్ వేర్ ప్రైవేట్ లిమిటెడ్" అనే సంస్థలో అతను పనిచేస్తున్నాడు. మంచి జీతం కూడా సంపాదించుకుంటూ ఉన్నాడు. కేరళ రాష్ట్రం, కన్నూర్ జిల్లాకు చెందిన అజేశ్, ఢిల్లీకి చెందిన ప్రియాంక కూడా ఇలాంటి విజయాలే సాధించారు.

తమ కలలను సాకారం చేసుకోవడంలో వారికి స్కిల్ భారత్ పథకం ఎంతో దోహదపడింది. యువతకు ఆత్మవిశ్వాసం కలిగించి, వారిని ఆర్థికంగా స్వతంత్రులను చేయడమే స్కిల్ భారత్ పథకం ఉద్దేశం. లక్షలాది మంది తమ జీవనోపాధిని సముపార్జించుకునేందుకు వీలుగా ఈ కార్యక్రమం దోహదం చేసింది. ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ పథకం అమలును వేగవంతం చేయడానికి కూడా ఈ పథకం దోహదపడుతోంది.

# ప్రతి గ్రామానికి చేరనున్న ఆప్టికల్ ఫైబర్



**దేశంలోని మారు మూల గ్రామానికి సైతం కూడా ఆప్టికల్ ఫైబర్ ఇంటర్నెట్ సదుపాయం కల్పించేందుకు ప్రభుత్వం పనులను ప్రారంభించింది**

దేశంలో ఇంటర్నెట్ సదుపాయం లేకుండా మిగిలిపోయిన గ్రామాలను కూడా వెయ్యి రోజుల్లో ఆప్టికల్ ఫైబర్ ఇంటర్నెట్ తో అనుసంధానం చేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. ఈ ఏడాది స్వాంత్ర్య దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని ఎర్రకోట బురుజు నుంచి ప్రసంగిస్తూ ప్రధానమంత్రి ఈ ప్రకటన చేశారు. ఆయన ఈ ప్రకటన చేసిన 36 రోజుల్లోనే ఆయన వ్యవహార శైలికి తగినట్టుగా మెరుపు వేగంతో పనులు కూడా మొదలయ్యాయి. హర్ గావ్ మే ఆప్టికల్ ఫైబర్ ద్వారా ఇంటర్నెట్ సువిధా పేరిట, ప్రతి గ్రామంలో ఆప్టికల్ ఫైబర్ ద్వారా ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే పనులు 2020, సెప్టెంబరు 21న మొదలయ్యాయి

- అప్టికల్ ఫైబర్ ఇంటర్నెట్ సౌకర్యం అంతకు ముందు కేవలం 5డజన్ల పంచాయతీలకే పరిమితమైంది. అయితే, గత ఐదేళ్లలో ఒకటిన్నర లక్షల పంచాయతీలకు ఇది అందుబాటులోకి వచ్చింది. రాబోయే వెయ్యి రోజుల్లో 6లక్షల గ్రామాలకూ ఆప్టికల్ ఫైబర్ నెట్ కనెక్షన్లు అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. "త్వరలోనే మన గ్రామాలు కూడా నగరాల్లాగానే ఆన్ లైన్ మార్కెట్ కు అనుసంధానం కాబోతున్నాయి. దేశంలోని ప్రతి ఊరూ, ప్రతి ఇల్లూ హైస్పీడ్ ఇంటర్నెట్ సదుపాయంతో అనుసంధానమైపోతుంది."

అని ప్రధాన మంత్రి అన్నారు. డిజిటల్ లావాదేవీల ప్రక్రియలో ప్రపంచంలోని అగ్రగామి దేశాల సరసన భారతదేశం కూడా ఉందన్న వాస్తవాన్ని గమనిస్తే, మనకు హైస్పీడ్ ఇంటర్నెట్ ఆవశ్యకత ఎంతో అర్థమైపోతుంది. గత ఆగస్టులోనే దాదాపు 3లక్షల కోట్ల రూపాయల మేర యు.పి.ఐ. డిజిటల్ లావాదేవీలు జరిగాయి. అయినా, గ్రామాలకు మంచి నాణ్యత కలిగిన, హైస్పీడ్ ఇంటర్ నెట్ సదుపాయం చాలా అవసరం.

## ప్రారంభ దశ


- ఇంటర్నెట్ సేవలను అందించేందుకు ప్రతి గ్రామానికి ఒకటి చొప్పున వైఫై హాట్ స్పాట్.ను, కామన్ సర్వీస్ సెంటర్.ను ఏర్పాటు చేస్తారు.
- ఎంపిక చేసిన ప్రభుత్వ సంస్థలకు ఒక వైఫైని, ఒక ఫైబర్ టు ది హోమ్ (ఎఫ్.టి.టి. హెచ్.) కనెక్షన్.ను ఉచితంగా అందిస్తారు.

## పథకం ఉద్దేశాలు

- అన్ని గ్రామాలను డిజటల్ గ్రామాలుగా మార్చడం
- గ్రామాలకు డిజిటల్ పరిజ్ఞాన సాధికారత కల్పించడం...డిజిటల్ పరిజ్ఞాన సాధికారతను వ్యాప్తి చేయడం, డిజిటల్ పరిజ్ఞాన లోటును భర్తీ చేసి, అన్ని గ్రామాలకు డిజిటల్ సేవలు అందించడం.
- సమ్మిళిత సామాజిక, ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించడం.
- పథకాన్ని పూర్తిగా అమలు చేసిన తర్వాత, పథకం సామాజిక ఆర్థిక ప్రభావంపై మథింపు నిర్వహించడం

## పథకం ప్రయోజనాలు

- ఈ-ఎడ్యుకేషన్, ఈ-వ్యవసాయం, టెలి మెడిసిన్, టెలీ-లా తోపాటుగా ఇతర సామాజిక భద్రతా కార్యక్రమాలను అమలు చేయడానికి ఈ పథకం దోహదపడుతుంది.
- ఒక మౌస్ క్లిక్ తో పౌరులందరికీ డిజిటల్ సదుపాయాలన్నీ అందుబాటులో ఉంటాయి.
- విత్తనాల నిల్వ పరిస్థితి, వాతావరణ సూచన వంటి అంశాలపై రైతులకు అవసరమైన సమాచారం అందుబాటులో ఉంటుంది. దేశవ్యాప్తంగా కల మార్కెట్ సదుపాయం కూడా రైతులకు అందుబాటులోకి వస్తుంది.
- రైతులు ప్రపంచంలో ఎక్కడైనా తమ ఉత్పత్తిని విక్రయించేందుకు ఈ సదుపాయం వీలు కలిగిస్తుంది.



# ఉద్యమానికి ఏడాది

# ఫిట్ ఇండియా

**ఆరోగ్యవంతమైన ప్రజలు, ఆరోగ్యంతో కూడిన కుటుంబాలు, ఆరోగ్యకర సమాజం,.. నవభారతావనికి, ఉత్తమ భారతావనికి ఇవే మార్గాలు**
**– ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**

**జీవితంలో ఆరోగ్య ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఫిట్ ఇండియా పేరిట ఉద్యమాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గత ఏడాది ప్రారంభించారు. శారీరక ఆరోగ్యం మెరుగుపరుచుకోవడం ఒక సవాలుగా తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రధాని ప్రజలకు ఉద్బోధించారు. 2014లో ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన నాటినుంచి ప్రధాని నిర్విరామంగా తన బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. 'ఏక్ భారత్, శ్రేష్ట్ భారత్' కలను సాకారం చేసుకునేందుకు ఫిట్ నెస్ ఎంత అవసరమో ఆయన తెలుసుకున్నారు.**

శారీరక, మానసిక ఆరోగ్యం ఎంత ప్రధానమో కోవిడ్-19 వైరస్ మహమ్మారి కూడా తెలియజెప్పింది. శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నవారికి వ్యాధి నిరోధక శక్తి బలంగా ఉంటుందని, అలాంటి వారికి కోవిడ్- వైరస్ సోకే అవకాశాలు చాలా తక్కువని, సోకినా వారు వేగంగా కోలుకుంటారని ప్రపంచవ్యాప్తంగా వైద్యులు చెబుతున్నారు

ఫిట్ భారత్ ఉద్యమం ప్రారంభించి ఏడాది అవుతున్న సందర్భంగా, 'వయస్సుకు తగిన ఫిట్ నెస్ నిబంధనావళి'ని ప్రారంభించారు. ప్రజలు ఆరోగ్యంగా, ఫిట్.గా ఉండాలన్న అంశానికి రోజూ 30 నిమిషాలు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రధాని సందేశం ఇచ్చారు. "శారీరకంగా ఆరోగ్యంగా ఉండటం కొంతమంది అనుకున్నట్టుగా అంత కష్టమేమీ కాదు. కొన్ని నిబంధనలు పాటిస్తూ, కొంత కష్టపడితే చాలు మనం ఆరోగ్యంగా ఉండవచ్చు." అని అన్నారు.

ఫిట్ ఇండియా ఆవశ్యకత ఏమిటో ఇప్పటికే రుజువైందని, కరోనా కాలంలో కూడా ఇది తన ప్రభావాన్ని చూపిందని అన్నారు. యోగాసనాలు, కసరత్తులు, నడక, పరుగు, ఈతకొట్టడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఆరోగ్యవంతమైన జీవనశైలి ప్రజల సహజ చైతన్యంలో భాగంగా మారుతున్నాయన్నారు.



## ప్రధాన మంత్రి తినటానికి ఇష్టపడేవి..

అల్పాహారంతో పాటు అల్లం, తక్కువ మోతాదు చక్కెరతో చేసిన తేనీటిని ఆయన సేవిస్తారు. ఆయనకు చాలా ఇష్టమైన ఆహార పదార్థాల్లో కిచిడీ ఒకటి. వీటితో పాటు, భఖ్రి, ఖండ్వీ, ధోక్లా వంటి గుజరాతీ వంటకాలను కూడా ఆయన ఇష్టపడతారు. ఇడ్లీ సాంబార్, దోశ, పోహ కూడా ఆయనకు ఇష్టమే. మధ్యాహ్న భోజనంలో స్వల్పంగా గుజరాతీ వంటకాలను లేదా దక్షిణాది వంటకాలను ఇష్టపడతారు. రాత్రి భోజనానికి దాల్ రోటీ లేదా కిచిడీ, దాల్ సాగ్ తీసుకుంటారు.

## ప్రధాన మంత్రి రోజూ చేసేవి

గత నెలతో 70వ ఏట ప్రవేశించిన ప్రధానమంత్రి రోజూ 18 గంటలపాటు నిర్విరామంగా పని చేస్తూ ఉంటారు. ఆయన రోజుకు నాలుగైదు గంటలు మాత్రమే నిద్రపోతారు. ఇంత తీరిక లేకుడా పనిచేసినప్పటికీ ప్రధానమంత్రి రాత్రిపూట ఎంత చురుకుగా, శక్తివంతంగా ఉంటారో ఉదయం కూడా అంతే శక్తితో ఉంటారు. ఆయనలోని ఈ లక్షణాన్ని తన ప్రత్యర్థులు కూడా అభినందిస్తారు. ఉదయం దాదాపు ఐదింటికి ప్రధాని నిద్రనుంచి మేల్కొంటారు. కాలకృత్యాల అనంతరం 45 నిమిషాలసేపు యోగా, ప్రాణాయామం చేస్తారు.

శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతి రోజూ 30 నిమిషాలు యోగా చేయడం, బ్యాడ్మింటన్, టెన్నిస్, ఫుట్ బాల్, కబాడీ ఆడటం లేదా కరాటే ఏదో ఒకటి చేయవచ్చని ప్రధాని అన్నారు. .

## ఫిట్ నెస్ ఎందుకు ముఖ్యం..?

2019 ఆగస్టు 29న ఫిట్ ఇండియా ఉద్యమాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఫిట్ నెస్ ఉద్యమ ఆవశ్యతకను గురించి ఆయన వివరించారు. జీవనశైలి ఆధారంగా సంక్రమించే మధుమేహం, రక్తపు పోటు వంటివి దేశంలో పెరిగిపోతున్నాయని అన్నారు. "కుటుంబంలోని 12-15 ఏళ్ల చిన్నారికి కూడా మధుమేహం సోకినట్టు కొన్ని సార్లు తెలుసుకుంటున్నాం.

## ఫిట్ గా ఉండటానికి ప్రత్యేక ఆహారం, క్రమం తప్పని యోగా..

ఆరోగ్యంగా ఉండటానికి ప్రధానమంత్రి మంత్రమేమిటో మనకు స్పష్టంగా తెలుస్తూనే ఉంది. ఉదయం ప్రకృతిలో గడపటం, యోగాభ్యాసం చేయడం ఆయన రోజూ చేసే పనులు. ఫిట్ నెస్ కోసం ఆయన ప్రత్యేక ఆహారం అందుబాటులో ఉంచుకుంటారు. తన ఫిట్ నెస్ పై వీడియోలను కూడా ఆయన దేశ ప్రజలతో పంచుకున్నారు. ఎంపిక చేసుకున్న ఫలానా పదార్థాలు మాత్రమే తినాలన్నది ప్రధాని ఆహార ప్రణాళిక కాదు. కానీ, ఎవరైనా తనకు నచ్చిన రెండు నిర్ణీత సమయాల్లో మాత్రమే ఆహారం తీసుకోవాలన్నది ఆయన ప్రణాళిక. ఉదాహరణకు ఉదయం 7గంటలకు ఆహారం తీసుకుంటే తిరిగి రాత్రి 7గంటలకు మాత్రమే తినాలి. ఏ భోజనమైనా మరీ సుదీర్ఘకాలం కాకుండా 55 నిమిషాల లోపునే ముగించడం అవసరం. ఇదే ఆహార ప్రణాళికను ప్రధాని చాలా కాలంగా అనుసరిస్తూ వస్తున్నారు. కనీసం 100మంది పార్లమెంటు సభ్యులు, అధికారులు వారి కుటుంబ సభ్యులు ఇదే ఆహార ప్రణాళికను పాటిస్తున్నారు. ఈ పద్ధతివల్ల చాలా మంది పార్లమెంటు సభ్యులు తమ బరువును తగ్గించుకోగలిగారు. 2019 లోక్ సభ ఎన్నికలకు ముందు కూడా ప్రధాని ఇదే ప్రణాళికను పాటించారు. ఈ పద్ధతిలో తనకు ప్రయోజనాలు కనిపించిన తర్వాత ఇలాగే ఫిట్ గా కొనసాగవలసిందిగా ఇతర ఎం.పి.లకు కూడా ప్రధాని సూచించారు. ఇందుకోసం 2020 సవత్సరంలో బడ్జెట్ సమావేశాలకు ముందు ఒక ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. దాదాపు 100 మంది ఎం.పి. లు ఇందులో పాల్గొన్నారు. భద్రతా సిబ్బందికి, వారి కుటుంబాల కోసం కూడా శిబిరం నిర్వహించగా, దాదాపు మూడు వేల మంది పాలుపంచుకున్నారు.

మీ పరిసరాల్లోనే చాలా మంది పలు రకాల వ్యాధులతో బాధపడటం మీకు కనిపిస్తుంది. 50 లేదా 60 ఏళ్ళ వయస్సులో గుండెపోటు ముప్పు ఎక్కువని గతంలో విన్నాం. అయితే, ఈ రోజున 30-40 సంవత్సరాల వాళ్లు, కొడుకులు, కూతుళ్లు కూడా గుండెపోటుతో ప్రాణాలు కోల్పోవడం మనం అప్పుడప్పుడు వింటున్నాం. పరిస్థితి నిజంగా చాలా ఆందోళకరం. అయితే, మనకు ఆశాకిరణం కూడా కనిపిస్తోంది. ఇలా, ఈ వ్యాధుల మధ్యలో నేను ఆశాకిరణం గురించి ఎలా మాట్లాడుతున్నానని మీకు ఆశ్చర్యం కలగవచ్చు. నేను సహజంగా సానుకూల ధోరణి, ఆశావహ దృక్పథంతో ఉంటాను. అందువల్లనే నాకు కొన్ని మంచి విషయాలు కూడా కనిపిస్తాయి." అని ప్రధానమంత్రి అన్నారు. "మనం క్రమం తప్పకుండా శరీరానికి శ్రమ ఇస్తూ తగిన కసరత్తులు చేస్తే మన శరీరం కూడా బలంగా, ఫిట్.గా ఉంటుంది. అవును.. మనకు మనమే సృష్టికర్తలం. అన్న భావన మనలో మొలకెత్తుతుంది. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఇదే ఆత్మవిశ్వాసం ఒక వ్యక్తి తన జీవితంలో, వివిధ రంగాల్లో కూడా విజయం సాధించడానికి దోహదపడుతుంది." అని మోదీ అన్నారు.

## క్రీడాకారులతో, ఫిట్ నెస్ నిపుణులతో ప్రధాని భేటీ

ఫిట్ నెస్ భారత్ ఉద్యమం తొలి వార్షికోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి మోదీ ఏడుగురు క్రీడాకారులతో, ఫిట్ నెస్ నిపుణులతో ఇతరులతో మాట్లాడారు. –పారా ఒలింపిక్ క్రీడల జావెలిన్ త్రో స్వర్ణపత విజేత దేవేంద్ర ఝుజారియా, జమ్ము కాశ్మీర్ కు చెందిన ఫుట్ బాల్ గోల్ కీపర్ అఫ్షాన్ అషిఖ్, సినీ నటుడు, మోడల్ మిలింద్ సోమన్, పోషకాహార నిపుణురాలు రజుతా దివేకర్, స్వామి శివధ్యానం సరస్వతి, క్రికెటర్ విరాట్ కోహ్లీ, విద్యావేత్త ముకుల్ కనిట్కర్ తదితరులతో ప్రధాన మంత్రి ముచ్చటించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ 'ఫిట్ ఇండియా ఉద్యమం' నిజానికి 'హిట్ భారత్ ఉద్యమం'గా మారిందన్నారు. స్వామి వివేకానంద మాటలను ప్రధాని ఉదహరిస్తూ, "బలమే జీవితం, బలహీనత అంటే మరణమే. విస్తరించడమే జీవితం.. కుంచించుకుని పోవడం అంటే మరణమే" అన్నారు.

## ఫిట్ ఇండియా ఉద్యమంలో ఏడాది పయనం

**55 వేల చోట్ల జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో30 లక్షల మందికి పైగా పాల్గొన్నారు.**

- ఆరోగ్యంగా, ఫిట్ గా ఎలా ఉండాలన్న మెలకువలు నేర్చుకునేందుకు గత ఏడాది కాలంలో కనీసం కోటి మంది ప్రజలు ఫిట్ ఇండియా వెబ్ సైట్ (www.fitindia.gov.in) ను సంప్రదించారు.
- 2.5 లక్షల పాఠశాలలు తమ పేర్లు రిజిస్టర్ చేయించుకున్నాయి. 1.67 లక్షల స్కూళ్లకు ఫిట్ భారత్ సర్టిఫికెట్ మంజూరైంది.
- రోజూ కనీసం ఒక పిరియడ్ ను ఫిట్ నెస్ కు, క్రీడలకు కేటాయిస్తామంటూ పాఠశాలలు హామీ ఇచ్చాయి.
- ఆరోగ్యంగా కొనసాగడానికి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్లాగింగ్ మాత్రమే సరైన కసరత్తు. జాగింగ్ చేస్తూనే దారివెంట ఉన్న చెత్తా చెదారాన్ని ఏరివేస్తూ వెళ్లడాన్నే ప్లాగింగ్ అంటారు.
- ఫిట్ భారత్ ఫ్రీడమ్ రన్ పేరిట నిర్వహించిన కార్యక్రమం దాదాపు 3 కోట్ల మందికి చేరింది.
- ఫిట్ ఇండియా వీక్ కార్యక్రమంలో 15 వేలకు పైగా పాఠశాలలు పాల్గొన్నాయి.
- ఫిట్ ఇండియా సైక్లోథాన్ సందర్భంగా 16వేల ప్రదేశాల్లో కనీసం 35 లక్షల మంది పాల్గొన్నారు.
- మహిళల కోసం నిర్వహించిన ఫిట్ ఇండియా మార్చ్ లో మహిళల ఆరోగ్యం పైనే దృష్టిని కేంద్రీకరించారు.

### కరోనా వైరస్ నియంత్రణకు ఫి ట్ ఇండియా

- కరోనా వైరస్ కు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ఫిట్ ఇండియా ఉద్యమం పలు కార్యక్రమాలు చేపట్టింది.
- లాక్ డౌన్ సమయంలో నిర్వహించిన ప్రచారోద్యమంలో లక్షలాది కుటుంబాలు పాలుపంచుకున్నాయి. ఫిట్ ఇండియా తమ జీవితంగా భాగంగా చేసుకున్నాయి.
- 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' (ఒకే భారత్, గొప్ప భారత్) నినాదం కింద కొన్ని స్థానిక క్రీడలను సూచించారు. దాదాపు పది లక్షల మంది నాటిని చూశారు. దేశంలోని సంప్రదాయ క్రీడలపై ఇది ప్రజలకు అవగాహన కలిగించింది.
- ఫిట్ నెస్ టాక్ కార్యక్రమంలో 3.5 లక్షల మందికి పైగా జనం పాల్గొన్నారు. ఇందులో క్రీడాకారులు కూడా తమ అనుభవాలను పంచుకున్నారు.
- వివిధ వయస్సుల వారికి విడివిడిగా నియమావళిని తయారు చేశారు. ఉదాహరణకు 5 నుంచి 18 ఏళ్ల వారికి, 18 నుంచి 65 సంవత్సరాల వారికి, 65 ఏళ్లకు పైబడిన వారికి ఇలా విడివిడిగా ప్రొటోకాల్ రూపొందించారు.

ఫిట్ ఇండియా పై ప్రధానమంత్రి పూర్తి ప్రసంగం కోసం క్యు.ఆర్. కోడ్ ను స్కాన్ చేయండి.

# కోవిడ్-19 సమయంలో రికార్డు సంఖ్యలో బిల్లులు ఆమోదించిన పార్లమెంట్

**పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో లోక్ సభ, రాజ్య సభ పని సామర్థ్యం 100 శాతానికి పైగా ఉంది. రికార్డు సంఖ్యలో బిల్లులు ఆమోదం పొందటంతో మొత్తం 11 ఆర్డినెన్సుల స్థానంలో పార్లమెంట్ చట్టాలు అమలులోకి వచ్చాయి.**

అభివృద్ధి దిశను గాడిలో పెట్టడానికి చేస్తున్న కృషిలో భాగంగా ప్రభుత్వం సెప్టెంబర్ 14న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఏర్పాటుచేసి ఎలాంటి విరామమూ లేకుండా సెప్టెంబర్ 23న ముగించింది. దేశం కరోనా సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ ఈ సమావేశాలు ఫలవంతమైనట్టు రుజువైంది. ఈ పది రోజులలో పార్లమెంటు 27 బిల్లులకు ఆమోదముద్ర వేయగా సగటున రోజుకు 2.7 బిల్లులను ఆమోదించినట్టయింది. ప్రభుత్వం ఆమోదించిన బిల్లులలో రైతులు, కార్మికులు, విద్య, ఆరోగ్యం సహా అనేక అంశాలకు సంబంధించినవి ఉన్నాయి. ఇవన్నీ ప్రభుత్వం ప్రతిపాదించిన 'ఆత్మ నిర్భర్ భారత్' ను బలోపేతం చేసేవే. రాజ్యాంగ పరంగా 85వ అధికరణం పేర్కొన్న అవసరాల దృష్ట్యా, చట్టపరమైన కార్యకలాపాల నిర్వహణ అనివార్యత దృష్ట్యా కరోనా సంక్షోభ సమయంలోనూ సమావేశాలు నిర్వహించవలసి వచ్చిందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖా మంత్రి ప్రహ్లాద్ జోషీ చెప్పారు. హోం మంత్రిత్వశాఖ, ఆరోగ్య మంత్రిత్వశాఖ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా నిబంధనలూ పాటిస్తూ, కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య సమావేశాలు నిర్వహించామన్నారు.




## వర్షాకాల_సమావేశాల_విహంగ_వీక్షణం:

- 2020 సెప్టెంబర్ 14 నుంచి 23 వరకు 10 రోజులపాటు 10 సమావేశాలు
- లోక్ సభ పని సామర్థ్యం 167 శాతం కాగా, రాజ్యసభ పని సామర్థ్యం 100.47 శాతంగా నమోదైంది.
- సమావేశాల సమయంలో 22 బిల్లులు (16 లోక్ సభలోను, 6 రాజ్యసభలోను) ప్రవేశపెట్టారు.
- పార్లమెంట్ ఉభయసభలూ 27 బిల్లులు ఆమోదించగా సగటున రోజుకు 2.7 బిల్లులు ఆమోదం పొందటమన్నది ఒక రికార్డు
- ఈ వర్షాకాల సమావేశాలలో 11 ఆర్డినెన్సుల స్థానంలో పార్లమెంట్ చట్టాలు చేసింది.



## దేశ సామాన్య పౌరుల విమానయానం

# కలలు కనే సాహసం చెయ్యి!

**ప్రాంతీయ విమానాశ్రయాలను అనుసంధానం చేసే ఉడాన్ పథకం చిన్న, మధ్య తరహా నగరాలలో 48 లక్షల మందికి పైగా విమానయానం చేయటానికి దోహదపడింది.**



నిర్మలమైన వినీలాకాశంలో విమానం ఎగురుతున్న ప్రతిసారీ తలపైకెత్తి చూసే ఒక మామూలు మనిషికి ఇది కచ్చితంగా కల నిజం కావటమే. మానవుడు తయారు చేసిన ఈ లోహ విహంగం రాత్రిపూట ప్రయాణిస్తున్నప్పుడు దిగటానికి ముందు దాని వెనుక భాగాన పైలట్ వేసే లైట్ల మెరుపు కూడా అంతే ఆశ్చర్యంతో చూసేట్టు చేస్తుంది.

ఈ మధ్య కాలంలో విమానంలో అడుగుపెట్టేదాకా చాలామంది భారత ప్రజలకు గగనతల ప్రయాణమన్నది బహుశా ఒక ఊహా ప్రపంచంగానే మిగిలిపోయింది. బడ్జెట్ ఎయిర్ లైన్స్ రాకతో ఒక మోస్తరు కంపెనీలలో పనిచేసే వృత్తినిపుణులు కూడా విమానాల్లో ప్రయాణించే సాహసం చేయటం మొదలైంది. గతంలో విమానం దిగిన వారిని పూలమాలలతో సత్కరించేవారు, వారు ఏదో మహత్తర విజయం సాధించినట్టు.

ఇప్పుడిక మామూలు దిగువ మధ్యతరగతి కుటుంబాల వంతు వచ్చింది. సెలవులు గడపటానికో, ఆఫీసు పనుల మీదనో, వ్యాపారం అవసరాల రీత్యానో, సుదూర ప్రాంతాల్లో ఉండిపోయిన బంధువులను కలవటానికో విమానాలెక్కుతున్నారు. గడిచిన మూడేళ్ళ కాలంలో అయితే, కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఉడాన్ (ఉడే దేశ్ కా ఆమ్ నాగరిక్- సామాన్య పౌరుణ్ణి విమానయానం చేయనిద్దాం) పథకంతో సామాన్యుడు సంబరం చేసుకుంటున్నాడు.

ప్రధాని నరేంద్ర మోదీ ఆశించిన విధంగా "ఒక హవాయి చెప్పులేసుకునే సామాన్యుడు సైతం విమానం ఎక్కగలిగే" ఉడాన్ పథకం 2017 లో రెక్కలు విప్పుకుంది.

## సమయం, డబ్బు ఆదా

రూ. 2,500 తనవి కాదనుకుంటే సామాన్యుడు కూడా గంట సేపట్లో 500 కిలో మీటర్ల దూరం ప్రయాణించవచ్చు. ఆ మాటకొస్తే అదే మొత్తంతో హెలికాప్టర్ లో కూడా ప్రయాణించవచ్చు.

భారతీయులు ఈ ఉడాన్ పథకాన్ని కాస్త సీరియస్ గానే తీసుకున్నట్టు కనబడతారు. 2016 అక్టోబర్ లో పథకం ప్రారంభమైన నాటినుంచే ప్రయాణాలు మొదలుపెట్టారు. ఆరోజు నుంచి ఇప్పటిదాకా ఉడాన్ కింద దాదాపు 48 లక్షలమంది విమాన ప్రయాణం చేశారు. ఇలాంటి సమూలమైన మార్పుకు దారితీసిన ఉడాన్ వలన పెద్ద ఎత్తున విమాన ప్రయాణాలకు గిరాకి పెరగటంతో పట్టణప్రాంతాల్లో విమానాశ్రయాల మౌలిక సదుపాయాలకు కూడా ప్రాధాన్యం పెరిగింది. గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళే వారికి కూడా వైమానిక అనుసంధానం అందుబాటులోకి వచ్చింది.

ఇది గమనించండి: స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి 2016 దాకా దేశంలో ప్రజల ప్రయాణానికి, సరకు రవాణాకు సుమారు 70 విమానాశ్రయాలున్నాయి. కానీ మూడేళ్ళ కాలంలోనే ఉడాన్ పథకం కింద 281 రూట్లు కలుపుకుంటూ ఐదు హెలిపోర్టులతో సహా 50 విమానాశ్రయాలు తోడయ్యాయి. ఉడాన్ కింద 766 రూట్లు ఎయిర్ లైన్స్ పరం అయ్యాయి. దీనివలన ఏటా 10 కోట్ల మంది విమానయానం చేయగలుగుతున్నారు.

**Air India**



ఇంకా ముందు ముందు ఎంతో ఉంది. 2026-27 కల్లా మరో 100 విమానాశ్రయాలు అందుబాటులోకి వచ్చి భారత వైమానిక చిత్రపటంలో నిలుస్తాయి. అవి కొత్తవి కావచ్చు, లేదా వాడకుండా వదిలేసినవి కావచ్చు.

విమానయానం అందుబాటులో ఉండటమే ఈ విప్లవాత్మకమైన ఉడాన్ పథకం విజయానికి కారణం. ఈ ధరను మామూలు టాక్సీ ప్రయాణం ధరతో పోల్చుకోగలుగుతున్నాం. సగటున టాక్సీకి కిలో మీటర్ కు రూ. 8-10 చెల్లిస్తుంటే ఉడాన్ పథకం కింద విమానప్రయాణానికి చెల్లించేది కిలోమీటరుకు రూ.5 మాత్రమే.

మరోవిధంగా కూడా ఉడాన్ పథకం సంచలనానికి కారణమైంది. విమాన ప్రయాణం అతికొద్దిమంది ధనికులకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్న మిథ్యను ధ్వంసం చేసింది.

విమాన ప్రయాణాన్ని సామాన్యునికి చేరువ చేయాలని ప్రధాని ఎప్పుడూ కలలు కనేవారన్నది రహస్యమేమీ కాదు. పార్టీ బాధ్యునిగా ఉన్నప్పుడు కూడా అప్పట్లో ఎబి వాజ్ పేయి ప్రభుత్వంలో పౌర విమానయాన శాఖామంత్రిగా ఉన్న రాజీవ్ ప్రతాప్ రూడీని కూడా అడిగేవారు, "ఎయిర్ భారత్ లోగో మహారాజా స్థానంలో సుప్రసిద్ధ కార్టూనిస్టు ఆర్ కె లక్ష్మణ్ చిత్రించిన సామాన్యుడి బొమ్మ పెట్టగలరా?" అని. ఆ తరువాత కాలంలో ఏం జరిగిందో అందరికీ తెలిసిందే. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టిన రెండేళ్ళకు 2016 లో కేంద్రం కొత్త వైమానిక విధానం ప్రకటించింది. దీంతో విమానయానం లక్ష్మణ్ కార్టూన్ లోని సామాన్యునికి అందుబాటులోకి వచ్చింది. ముందుగా ప్రాంతీయంగా విమానాశ్రయాల అనుసంధానంతో మొదలై విమాన ప్రయాణాన్ని సామాన్యుడి చెంత చేర్చింది. ప్రాంతీయ అనుసంధాన పథకం (ఆర్ సి ఎస్) – ఉడాన్ కింద సిమ్లా-న్యూఢిల్లీ మధ్య తొలి విమానయానాన్ని 2017 ఏప్రిల్ లో ప్రధాన మంత్రి ప్రారంభించారు.

## పథకం గురించి

అంతర్జాతీయంగా మూడవ అతిపెద్ద వైమానిక రంగ మార్కెట్ అయిన భారత దేశంలోని ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి

## బహుళ ప్రయోజనాలు

సగటు భారతీయుడు ఇంతకు ముందెన్నడూ లేని విధంగా విమానాల్లో ప్రయాణించటం ఒక్కటే కాదు, ఉడాన్ పథకం వలన బహుళ ప్రయోజనాలు కనిపించాయి. పర్యాటక రంగం ఎదగటంతో ఉత్సాహం, ఆకాంక్షలు నింపుకున్న యువతకు కొత్త ఉపాధి అవకాశాలు వచ్చాయి.



**ఉపాధి:** ఎగిరే ప్రతి విమానమూ విమానం లోపల, విమానాశ్రయంలో, మరమ్మతులలో, ఎయిర్ ట్రాఫిక్ నిర్వహణలో, ప్రయాణీకుల సామగ్రి నిర్వహణ తదితర సౌకర్యాల కల్పనలో కనీసం 100 మందికి ఉపాధి కల్పిస్తుంది. ఉడాన్ కింద లాభాలను గరిష్ఠం చేసే ఉద్దేశ్యంతో పర్యాటకరంగాన్ని ప్రోత్సహించటానికి 46 రూట్లు గుర్తించారు. పేరుమోసిన పర్యాటక కేంద్రాలను కలిపే 23 రూట్లు ఇప్పటికే వాడకంలోకి వచ్చాయి.

**పర్యాటకం:** పర్యాటక కేంద్రాలుగా పేరుమోసిన బుద్ధిస్ట్ సర్క్యూట్, ఆగ్రా, జైపూర్, ఉదయ్ పూర్, వారణాసి, రాజమండ్రి, గోవా, విద్యానగర, గౌచార్ తదితర ప్రదేశాలు ఇప్పటికే వాయుమార్గంలో అనుసంధానమయ్యాయి. ఈశాన్య రాష్ట్రాల్లోని పర్యాటక ప్రదేశాలను అనుసంధానం చేసి అందుబాటులోకి తీసుకురావటానికి అగర్తలా-ఐజ్వాల్, షిల్లాంగ్-కోల్ కతా, గువాహతి – పాక్యాంగ్, దిమాపూర్-ఇంఫాల్ వాయుమార్గాలను వాడుతున్నారు. అహ్మదాబాద్ లో సబర్మతి ఒడ్డున, ఉత్తరాఖండ్ లో తెహ్రీ డామ్ దగ్గర, తెలంగాణలో నాగార్జున సాగర్ పక్కన విమానాశ్రయాల అభివృద్ధి చురుగ్గా సాగుతోంది. సర్దార్ సరోవర్ ప్రాజెక్టు సమీపంలో సమైక్యతా స్ఫూర్తి చిహ్నంగా చేపట్టిన సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ విగ్రహాన్ని సందర్శించే యాత్రికుల కోసం కూడా ఈ నెలాఖరులోగా ఏర్పాట్లు పూర్తికావస్తున్నాయి.

**ఆర్థిక వ్యవస్థ:** వాయుమార్గ అనుసంధానం విస్తరించటం వలన భారత్ లో మరిన్ని ప్రదేశాలు చౌకగా లభ్యమయ్యే మానవవనరులను వాడుకునేలా విదేశీ, స్వదేశీ వ్యాపారాలను ఆకట్టుకోగలుగుతాయి. అంతర్జాతీయ పౌరవిమానయాన సంస్థ అధ్యయనం ప్రకారం వాయుమార్గ అనుసంధానం వలన ఆర్థికపరంగా 3.1 రెట్లు, ఉపాధి ఆరు రెట్లు పెరుగుతుంది. ఉదాహరణకు కిషన్ గఢ్ విమానాశ్రయాన్ని ఢిల్లీ, అహమ్మదాబాద్, ఇండోర్, హైదరాబాద్ తో అనుసంధానం చేయటం వల్ల పాలరాతి వ్యాపారానికి ఎంతో లబ్ధి చేకూరింది. ఈ ప్రాంత వర్తకుల వ్యాపార ఆదాయం ఈ మధ్య కాలంలో 3 రెట్లు పెరిగింది.

# విజయ యాత్ర

## కల ఆరంభం

- ఈ పథకం కింద ఉడాన్ 1, ఉడాన్ 2, ఉడాన్ 3, ఉడాన్ 4 అనే నాలుగు దశలకు ఆమోదం లభించింది. దీనికింద 70 విమానాశ్రయాలు ఎంపికయ్యాయి. ఇప్పటిదాకా ఐదు హెలిపోర్టులతో సహా 50 విమానాశ్రయాలు 281 మార్గాలలో వాడకంలో ఉన్నాయి.
- మొదటి మూడు దశల్లో 688 మార్గాలు ఎంపికయ్యాయి. మొదటి దశ కింద 56 మార్గాలు పని చేస్తున్నాయి. రెండో దశలో 118, మూడో దశలో 100 పనిచేస్తున్నాయి. ఇప్పటిదాకా 766 ఆమోదం పొందాయి.
- కరోనా సంక్షోభ సమయంలోనూ నాలుగో దశ కింద 78 మార్గాలకు ఆమోదం లభించింది. ఈశాన్య రాష్ట్రాలు, కొండ ప్రాంతాలు, దీవులమీద దృష్టి సారించారు.
- ఆమోదం పొందిన మార్గాలలో ఇప్పటికే సేవలందుకుంటున్న 29, పూర్తిగా కొత్తవి 8 ఉన్నాయి. వాటిలో 2 హెలిపోర్టులు, 1 జలవిమానాశ్రయం ఉన్నాయి. మరో రెండు విమానాశ్రయాలలో నామమాత్ర సేవలున్నాయి. ఉడాన్-4 కింద హెలికాప్టర్లు, సముద్రవిమానాలు కూడా చేర్చారు.

## ముందున్న సవాలు

- ఇప్పటివరకు 48 లక్షల మంది ఈ పథకం కింద లబ్ధి పొందారు. మెట్రో నగరేతర విమానాశ్రయాలలో స్వదేశీ ప్రయాణికుల వాటా 5 శాతం పాయింట్లు పెరిగాయి.
- ఉడాన్ కింద వచ్చే ఐదేళ్ళలో 1,000 మార్గాలను వాడకంలోకి తీసుకురావటం, మరో 100 విమానాశ్రయాలను పునరుద్ధరించటం దీని లక్ష్యం. ఇందులో 30 హెలిపోర్టులు, 10 జల విమానాశ్రయాల అభివృద్ధి కూడా ఉంది.
- ఏటా పది కోట్ల మందికి సబ్సిడీతో కూడిన ప్రయాణం ఏర్పాటు చేయటమే లక్ష్యం.
- ఈ పథకం కింద అన్ని రాష్ట్రాలూ, కేంద్రపాలిత ప్రాంతాలు అనుసంధానమవుతాయి.
- వ్యవసాయోత్పత్తుల రవాణా కోసం కృషి ఉడాన్ ప్రారంభం.
- ఈ పథకం కింద 650కి పైగా కొత్త నగరాల మధ్య రాకపోకలకు నిర్ణయం. ఇప్పటికే 200 ప్రదేశాల అనుసంధానం.
- దేశపు ఐదు భౌగోళిక ప్రాంతాలైన ఉత్తరాది, దక్షిణాది, తూర్పు, పడమర, ఈశాన్య ప్రాంతాల మధ్య సమతుల్యంతో కూడిన అనుసంధానం.







"స్వాతంత్ర్యం వచ్చి 67 ఏళ్ళు గడిచిన 2014 దాకా పాటు భారతదేశంలో 65 విమానాశ్రయాలు మాత్రమే ఉన్నాయి. అంటే, సగటున సుమారు ఏడాదికి ఒకటి చొప్పున. ఇదీ వాళ్ళ దూరదృష్టి, వేగం. గడిచిన నాలుగేళ్లలో సగటున ఏడాదికి తొమ్మిది చొప్పున 36 విమానాశ్రయాలు నిర్మించాం. ఇది తొమ్మిదిరెట్లు వేగవంతం. ఈ లక్ష్యం చేరటానికి వాళ్లకైతే 40 ఏళ్ళు పట్టేది".

-ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ (సిక్కింలోని పాక్యాంగ్ లో విమానాశ్రయ ప్రారంభోత్సవ సందర్భంగా)

నగరాలు మెట్రోపాలిటన్ నగరాలతో అనుసంధానమయ్యాయి. ప్రాంతీయ అనుసంధానంలో భాగంగా విమానాలు రాష్ట్ర రాజధానులను దాటి ఇతర ముఖ్యమైన నగరాలను కలిపేలా ప్రోత్సహించారు. విమాన సంస్థలు గ్రామీణ ప్రాంతాలకు దగ్గరవటానికి వీలుగా వాటికి ఆర్థికపరమైన ప్రోత్సహకాలు ఇస్తున్నారు.

## విమానయాన సంస్థలకు మద్దతు

ఏ రూట్ లో అయినా విమానాలు నడిపే సంస్థను వేలం ద్వారా ఎంపికచేస్తారు. కనీసం 50 శాతం సీట్లు గంటకు రూ.2,500 చొప్పున కేటాయించాలన్నది షరతు. అలాంటి వైమానిక సంస్థలు 9నుంచి 40 సీట్లవరకు సబ్సిడీ పొందటానికి అర్హమైనవి.

అందుబాటులో ఉండేలా చూసేందుకు గరిష్ఠ విమాన టికెట్ ధర మీద పరిమితి ఉంది. వైమానిక సంస్థలకు గిట్టుబాటు కావటానికి వీలుగా ఆ తేడా మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వటం ద్వారా ప్రాంతీయ రూట్లలో విమాన ప్రయాణం వాణిజ్యపరంగా లాభదాయకమయ్యేలా చూస్తాయి. సేవల అందుబాటులేని విమానాశ్రయాలలో ఇంధనం ధరలమీద, మౌలిక సదుపాయాల అభివృద్ధికిప్రత్యేక రాయితీలు ఇవ్వటం వలన పెద్ద వైమానిక సంస్థల నిర్వహణ మెరుగుపడటమే కాకుండా ప్రాంతీయంగా చిన్న సంస్థల ప్రారంభానికి దారితీసింది.

వైమానిక టర్బైన్ ఇంధనం మీద ఎక్సైజ్ సుంకం తగ్గింపు, సర్వీస్ టాక్స్ రాయితీల వలన ప్రాంతీయంగా నడిచే విమానాలు మరింత గిట్టుబాటుగా తయారయ్యాయి.

రాష్ట్ర ప్రభుత్వాలు తమ తరఫున వైమానిక టర్బైన్ ఇంధనం మీద వాట్ ను ఒక శాతం లేదా, అంతకంటే తక్కువకు తగ్గిస్తూ ఒప్పందాలమీద సంతకం చేయాలి. భద్రతాసిబ్బందిని, అగ్నిమాపక సిబ్బందిని ఉచితంగా ఏర్పాటు చేయాలి. విద్యుత్, నీరు తదితర సౌకర్యాలను సాధ్యమైనంత రాయితీ ధరలకు అందించాలి. విమానాశ్రయ నిర్వాహకులు కూడా లాండింగ్, పార్కింగ్ ధరలు తగ్గించాలి. భారతదేశంలో ప్రాంతీయవైమానిక సంస్థలకున్న భారీ అవకాశం దృష్ట్యా వైమానిక రంగం ఎప్పటికప్పుడు మారుతూ వస్తోంది.

విమాన ప్రయాణికుల కోణంలో చూసినప్పుడుఆశాజనకమైన విషయమేంటంటే, ప్రాంతీయ అనుసంధానాన్ని కేంద్రం మరో రెండడుగులు ముందుకు తీసుకువెళ్లాలనుకోవటం. అన్నిటికంటే ముఖ్యంగా పట్టణప్రాంత, ప్రాంతీయ వైమానిక రంగపు ఆశావాదం అర్థమవుతూనే ఉంది.

ఉడాన్ పథకం ప్రారంభం సందర్భంగా ప్రధాని ప్రసంగం పూర్తిపాఠం కోసం క్యు ఆర్ కోడ్ ను స్కాన్ చేయండి



# పుల్వామా

## భారతదేశపు పెన్సిల్ జిల్లా

**ప్రభుత్వం కార్యక్రమాల సాయంతో పుల్వామా జిల్లాలోని ఔఖూ గ్రామం భారతదేశపు పెన్సిల్ గ్రామంగా తయారైంది. దేశంలో పెన్సిల్ తయారీలో వాడే చెక్కను 90 శాతం ఈ గ్రామమే అందిస్తూ ఉంది.**



జమ్మూ-కశ్మీర్ లోని పుల్వామా జిల్లా ఎంతోకాలంగా తీవ్రవాదానికి పెట్టిందిపేరు. దానికితోడు 2019 ఫిబ్రవరి 14 నాటి తీవ్రవాదుల దాడితో మరింత చెడ్డపేరు మూటగట్టుకుంది.

కానీ ఇప్పుడు ఆ జిల్లా తన పాత పేరు పోగొట్టుకొని నవభారతంలో సరైన స్థానంకోసం ప్రయత్నిస్తోంది. ప్రభుత్వ కార్యక్రమాల సాయంతో జిల్లాలోని ఔఖూ గ్రామం భారతదేశపు పెన్సిల్ గ్రామంగా తయారైంది. దేశంలో వాడే 90 శాతం పెన్సిల్ చెక్కను ఈ గ్రామమే అందిస్తూ ఉంది. కేవలం 10 శాతం మాత్రమే కేరళనుంచి వస్తుంది.

ఈ జిల్లాలోని మాగాణి భూముల్లో మాత్రమే పెరిగే పోప్లర్ చెట్ల కలపతో ఇళ్ళలోనే పెన్సిల్ చెక్క తయారుచేస్తారు. ఇలాంటి యూనిట్లు ఇక్కడ డజన్లకొద్దీ ఉన్నాయి. ఈ కేంద్రపాలిత ప్రాంతానికి ఒక కొత్త గుర్తింపునిస్తున్న ఔఖూ క్రమంగా పెన్సిల్ తయారీ హబ్ గా మారుతోంది. మీరు ఎప్పుడు పెన్సిల్ చేతబట్టినా, అది కశ్మీరీ శ్రమ ఫలమే కావచ్చు.

ఆర్టికిల్ 370 రద్దు తరువాత ఈ కేంద్ర పాలిత ప్రాంతాన్ని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావటానికి కేంద్రం అనేక చర్యలు తీసుకుంది. ఈ లక్ష్యసాధన కోసం పుల్వామా జిల్లాలో తీవ్రవాదాన్ని సమూలంగా తుడిచిపెట్టి దేశపు పెన్సిల్ జిల్లాగా దానికో గుర్తింపు తెచ్చిపెట్టాలనుకుంది.

దేశంలోని పెన్సిల్ చెక్కలో 90 శాతం ఔఖూ నుంచే వస్తుంది. మొత్తం పెన్సిల్స్ ఇక్కడే తయారయ్యేలా దీన్నొక ప్రత్యేక జోన్ గా అభివృద్ధి చేస్తున్నారు. 400 మందికి పైగా గ్రామస్తులు ఈ వ్యాపారంలో ఉండగా ఇప్పుడు మరింత ఉపాధి దొరకబోతోంది. నిరుడు పెన్సిల్ చెక్కతో రూ. 107 కోట్ల ఆదాయం వచ్చింది.

అనంత నాగ్ జిల్లాలోని గ్రామాల్లో కూడా పెన్సిల్ చెక్క తయారుచేస్తారు. కానీ పెన్సిల్ గ్రామమనే పేరు ఔఖూకు సబ్సిడీకి అర్హత తెచ్చిపెడుతోంది. వ్యాపారాన్ని విస్తరిస్తూ పరిశ్రమకు తనవాటా అందించగలుగుతోంది.

1960 నుంచి దేవదారు వృక్షాలతో పెన్సిల్ చెక్క తయారుచేస్తూ వచ్చారు. దీనివలన దేవదారు వృక్ష సంపద అంతరించిపోతూ వస్తోంది. పోప్లర్ వాడకం వలన ఇక్కడి సహజవనరులను కాపాడటం సాధ్యమవుతోంది. కశ్మీర్ క్రికెట్ బ్యాట్లకు మార్కెట్ కల్పించాల్సిన అవసరం కూడా ఉంది. కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న చొరవ వలన హస్త కళలకు ప్రోత్సాహం లభించటమే కాదు, జమ్మూకశ్మీర్ లో మారిన పరిస్థితిలో స్థానికతకు, స్వయం సమృద్ధ భారత్ నినాదానికి ఊతమిచ్చినట్టవుతోంది. ఇప్పుడిక దేశంలో అందరి చేతిలో ఉండేది పుల్వామాలో తయారైన పెన్సిళ్ళు మాత్రమే.

# సామాన్య ప్రజల సాధికారత దిశలో ఉచితంగా సమాచారం, వినోదం




మారుమూల సరిహద్దు గ్రామాలకు సైతం ధరకు తగ్గ విలువతో నాణ్యమైన సమాచారం అందించే మాధ్యమం డిడి ఫ్రీడిష్. ఇది క్రమంగా జనబాహుళ్యానికి, మరీ ముఖ్యంగా సమాజంలోని బడుగు బలహీన వర్గాలకు సాధికారత సమకూర్చే ఆయుధంగా తయారవుతోంది. అదే సమయంలో వినోద సాధనంగానూ పనిచేస్తోంది.

ప్రాథమిక అత్యవసరాల తరువాత ప్రజలకు కావాల్సింది సమాచారం, వినోదం. కానీ భారతదేశంలో చాలామంది ఖరీదైన డిటిహెచ్ లేదా కేబుల్ సేవలు అందుకునే స్థితిలో లేరు. అలాంటి ప్రజల సాధికారత కోసం సమాచారం అందేలా డిడి ఫ్రీడిష్ ప్రవేశపెట్టారు. దీనికి ఒకసారి రూ. 1200 చెల్లిస్తే చాలు.

బ్రేకింగ్ న్యూస్ తొక్కిసలాటలో దూరదర్శన్, ఆకాశవాణి తరచూ నలిగిపోయినా, వాటి విశ్వసనీయత డిడి ఫ్రీడిష్ కు అదనపు బోనస్.

కొన్నిసార్లు పుకార్లను నమ్ముతూ సాగే ఇతర చానల్స్ మధ్య విశ్వసనీయత చాటుకునే దూరదర్శన్, ఆకాశవాణి ప్రత్యేకంగా నిలుస్తాయని కేంద్ర సమాచార, ప్రసారశాఖామంత్రి ప్రకాశ్ జావడేకర్ అన్నారు. దూరదర్శన్ ఒక విశ్వసనీయ వ్యవస్థ.

డిడి ఫ్రీడిష్ ఒక ఉచిత వేదిక. ప్రైవేట్ డిటిహెచ్, కేబుల్ వేదికలకు పెద్దమొత్తంలో చందాలు కట్టలేని ప్రజలకు అందుబాటులో ఉండే ఏకైక ప్రత్యామ్నాయం. బాహ్యప్రపంచపు వార్తలు, విశ్లేషణలతోబాటు పెద్ద మొత్తం చందా కట్టగలిగే ధనవంతులకు మాత్రమే అందుబాటులో ఉండే నాణ్యమైన వినోదం కూడా ఎలాంటి చందాలేకుండానే ప్రజలకు అందిస్తుంది.

ఇలాంటి ఉచిత సేవ అందించే వ్యవస్థ ఏర్పాటును 10వ ప్రణాళిక ఆమోదించింది. ప్రసారభారతి ద్వారా ఇది అమలవుతోంది. మిగిలిన ప్రైవేట్ డిటిహెచ్ ఆపరేటర్ల లాగా ప్రసారభారతి తన డిడి ఫ్రీడిష్ చూస్తున్నందుకు ప్రేక్షకులనుంచి ఎలాంటి నెలవారీ చందానూ వసూలు చేయదు.

ఈ పథకాన్ని మొదట ఎస్.ఎఫ్.సి ఆమోదించగా అటల్ బిహారీ వాజ్ పేయ్ ప్రభుత్వం ఉన్న కాలంలో 2003లో మంత్రిమండలి ఆమోదం కూడా లభించింది. 30 చానల్స్ తో కె.యు. బాండ్ పంపిణీ వ్యవస్థకు అనుమతించగా అందులో 20 దూరదర్శన్ చానల్స్ తోబాటు ప్రైవేట్ బ్రాడ్ కాస్టర్ల ఉచిత చానల్స్ 10 ఉండేవి. ఇందులో చోటు కావాలనుకునే ప్రైవేట్ చానల్స్ నుంచి ప్రసార భారతి కారేజ్ ఫీజు వసూలు చేస్తూ వచ్చింది.



“ పేద, మధ్యతరగతి ప్రజలకు మోదీ ప్రభుత్వ కానుక ఫ్రీడిష్. ఇందులో 104 కు పైగా చానల్స్ ఉన్నాయి. ఏ ఎలక్ట్రానిక్ షాపులోనైనా ఫ్రీడిష్ కొనుక్కోవచ్చు. రూ. 1200 పెట్టి కొనుక్కుంటే జీవితాంతం ప్రసారాలు చూడవచ్చు. ప్రైవేట్ డిటిహెచ్ ఆపరేటర్లు నెలవారీ చందాలు వసూలు చేస్తారు. ఫ్రీడిష్ లో జీ, స్టార్, సోనీ,కలర్స్ సహా అనేక ఇతర చానల్స్ ఉంటాయి. ఇందులో న్యూస్, స్పోర్ట్స్ తోబాటు 34 ఎడ్యుకేషన్ చానల్స్ కూడా ఉన్నాయి. అవన్నీ చూడవచ్చు. ఈ రోజే ఫ్రీడిష్ తెచ్చిపెట్టుకోండి. ”

**-ప్రకాశ్ జావడేకర్,**
**కేంద్ర సమాచార, ప్రసార శాఖా మంత్రి**

ఆ తరువాత 2004లో ప్రభుత్వం డిడి డిటిహెచ్ వేదిక సామర్థ్యాన్ని 30 నుంచి 40 చానల్స్ కు పెంచింది. అందులో 17 దూరదర్శన్ చానల్స్ తోబాటు 23 ప్రైవేట్ ఉచిత చానల్స్ ఉండేవి. అనేక ప్రభుత్వ పథకాల కింద ఈ వేదిక సామర్థ్యం పెరుగుతూ వచ్చి ప్రస్తుతం 112 స్టాండర్డ్ డెఫినిషన్ చానల్స్, 48 రేడియో చానల్స్ అందుతున్నాయి. డిడి ఫ్రీడిష్ లో వివిధ తరహాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వైవిధ్యభరితమైన చానల్స్ ఉన్నాయి.

### డిడి ఫ్రీ డిష్ సెట్ టాప్ బాక్సులు

డిడి ఫ్రీడిష్ కోసం దూరదర్శన్ ఆధీకృత సెట్ టాప్ బాక్సుల విధానం ప్రవేశపెట్టింది. అలాంటి బాక్సులు తయారుచేసే 10 మంది తయారీదారులను ఎంపానెల్ చేసింది. ఇది ప్రేక్షకులకు మెరుగైన వీక్షణానుభవం ఇస్తుంది. ప్రస్తుతం అధికభాగం బాక్సులు దిగుమతి చేసుకుంటున్నవే. అయితే, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆశయాలైన డిజిటల్ భారత్, ‘మేక్ ఇన్ భారత్’ నినాదాలకు అనుగుణంగా వాటి తయారీ భారత్ లోనే జరిగే విధంగా ప్రసార భారతి ఇండియన్ కండిషనల్ యాక్సెస్ సిస్టమ్ (ఐ-కాస్) ను అమలు చేస్తోంది. భారత ప్రభుత్వపు ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ

## లాక్ డౌన్ లో డిజిటల్ అభ్యసనం

SWAYAM PRABHA
Free DTH Channel for Education

* కరోనా సంక్షోభ కాలంలో పాఠశాలలు, కళాశాలలు మూతబడిన నేపథ్యంలో వినోదం, సమాచారం అందించటంతోబాటు విద్యార్థులకు నిరాటంకంగా అభ్యసన అవకాశం కల్పించింది. పట్టణప్రాంత విద్యార్థులు ఆన్ లైన్ తరగతుల సౌకర్యం పొందుతుండగా, 34 డిటిహెచ్ చానల్స్ తో కూడిన స్వయం ప్రభ అందించే విద్యా కార్యక్రమాలను మారుమూల ప్రాంత విద్యార్థులు కూడా అందుబాటులోకి తెచ్చింది డిడి ఫ్రీడిష్.
* స్వయం ప్రభ చానల్స్ అత్యంత నాణ్యమైన విద్యాకార్యక్రమాలను జి శాట్-15 ద్వారా రోజూ రేయింబవళ్ళూ ప్రసారం చేస్తున్నాయి. ప్రతిరోజూ కనీసం నాలుగు గంటలపాటు కొత్త అంశాలు అందిస్తూ మరో ఐదుసార్లు పునఃప్రసారం చేయటం ద్వారా విద్యార్థులు తమకు వీలున్న సమయం ఎంచుకునే వీలు కల్పించింది.
* ఎన్.పి.టి.ఇ.ఎల్, ఐఐటి లు, యుజిసి, సిఇసి, ఇగ్నో, ఎన్.సి.ఇ.ఆర్.టి, ఎన్.ఐ.ఒ.ఎస్ ఈ కార్యక్రమాలను అందిస్తాయి. ఇన్ఫ్లిబ్నెట్ సెంటర్ దీని వెబ్ పోర్టల్ ను నిర్వహిస్తుంది.
* డిగ్రీ, పిజి కోర్సుల పాఠ్యాంశాలకు అనుగుణమైన బోధన అందిస్తుంది. ఆర్ట్స్, సైన్స్, కామర్స్, పెర్ఫార్మింగ్ ఆర్ట్స్, సోషల్ సైన్సెస్, హ్యుమానిటీస్, ఇంజనీరింగ్, టెక్నాలజీ, మెడిసిన్, అగ్రికల్చర్ తదితర విభాగాలలో బోధన ఉంటుంది. పాఠశాలల సిలబస్ తో బాటు పోటీ పరీక్షలకు హాజరయ్యే 11, 12 తరగతుల విద్యార్థులకు కూడా సహాయపడుతుంది




## బంగ్లాదేశ్, దక్షిణ కొరియా చానల్స్ సైతం

2019 జూన్ నుంచి బంగ్లాదేశ్ టీవీ యాజమాన్యంలోని 'బిటివి వరల్డ్' చానల్ డిడి ఫ్రీడిష్ లో అందుబాటులోకి వచ్చింది. తూర్పు భారత ప్రేక్షకులకు ఇది ప్రత్యేకంగా ఆసక్తి కలిగిస్తుంది. కెబిఎస్ అనే కొరియా ప్రభుత్వపు 24X7 చానల్ కూడా డిడి ఫ్రీడిష్ ద్వారా అందుతోంది.

మంత్రిత్వశాఖ తీసుకున్న చొరవ ఫలితంగా డిడి ఫ్రీడిష్ వేదికలో ఐ-కాస్ వాడుతున్నారు.

ఈ పథకం దేశంలోని అన్ని ప్రాంతాలకూ అందేలా ప్రభుత్వం వివిధ పథకాల కింద మారుమూల ప్రదేశాలు, కొండప్రాంతాలు, వామపక్ష తీవ్రవాదం ప్రబలంగా ఉన్న చోట్ల ఉచితంగా డిడి ఫ్రీడిష్ సెట్ టాప్ బాక్సులు పంపిణీ చేసింది. ప్రభుత్వం నిరుడు జమ్మూ-కశ్మీర్, లద్దాఖ్ లో 30,000 డిడి ఫ్రీడిష్ సెట్ టాప్ బాక్సులు పంచింది. ఈ ఏడాది కూడా వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో 1,20,000 సెట్ టాప్ బాక్సులు పంచాలనుకుంటోంది

## వైవిధ్యభరితమైన చానల్స్

ఇప్పుడు డిడి ఫ్రీడిష్ లో అందుతున్న చానల్స్ లో 38 డిడి చానల్స్ ఉండగా, 2 పార్లమెంట్ చానల్స్, 2 విదేశీ ప్రజా ప్రసార చానల్స్, ప్రైవేట్ శాటిలైట్ రంగంలో వివిధ తరహాలకు ప్రాతినిధ్యం వహిస్తూ 67 జనరల్ ఎంటర్టైన్మెంట్, సినిమా, న్యూస్, స్పోర్ట్స్, ఆధ్యాత్మిక. మ్యూజిక్ చానల్స్ ఉన్నాయి. 2019లో 11 రాష్ట్రాల డిడి చానల్స్ డిడి ఫ్రీడిష్ ద్వారా భారత శాటిలైట్ పరిధిలోకి వచ్చాయి. మొదటిసారిగా చత్తీస్ గఢ్, గోవా, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, త్రిపుర, ఉత్తరాఖండ్ వాటి సొంత దూరదర్శన్ చానల్స్ శాటిలైట్ నెట్ వర్క్ మీద డిడి ఫ్రీడిష్ ద్వారా అందుబాటులోకి వచ్చాయి.

## కొద్దిపాటి పెట్టుబడితో

డిడి ఫ్రీ డిష్ కోసం ఏకమొత్తంగా ఒకసారి కొద్దిపాటి పెట్టుబడి చాలు. డిష్ రిసీవ్ సిస్టమ్ లో భాగంగా సెట్ టాప్ బాక్స్, చిన్న డిష్ యాంటెన్నా వస్తాయి. చందా ఏదీ కట్టకుండానే జీవితాంతం ఉచితంగా చూడవచ్చు. ఈ ప్రత్యేకమైన నమూనా దేశవ్యాప్తంగా 3.8 కోట్ల ఇళ్ళకు అందుతూ అతి పెద్ద డిటిహెచ్ నెట్ వర్క్ గా నిలిచింది.

## మారుమూల ప్రాంతాలకూ టీవీ అందుబాటు

సరైన దారి కూడా లేని మారుమూల, సరిహద్దు ప్రాంతాల్లోని లక్షలాది మంది పేద ప్రజలకు డిడి ఫ్రీడిష్ టీవీ వీక్షణావకాశం కలుగుతోంది. సమాజంలోని బడుగు, బలహీనవర్గాలలో సాధికారత నింపే ఆయుధంగా ఇది పనిచేస్తోంది. నాణ్యమైన సమాచారాన్ని అతితక్కువ ధరకే అందిస్తోంది. ■

# కొత్తగా నమోదయ్యే కేసులతో పోలిస్తే పెరిగిన కరోనా రికవరీలు




## కొవిడ్ -19పై పోరాటాన్ని సమర్థవంతంగా కొనసాగిస్తోన్న భారత్

కొవిడ్ -19 మహమ్మారి వైరస్‌పై భారత్ రాజీలేని పోరాటం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం సమయానికి చేపట్టిన చర్యల కారణంగాను, టెస్టింగ్, ట్రేసింగ్, ట్రీట్‌మెంట్ (పరీక్షలు, గుర్తించడం,చికిత్స) ద్వారా కరోనాను కట్టడి చేద్దామంటూ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు కారణంగాను రికవరీ రేటు పెరిగింది. భారత్ లో కరోనా నుంచి కోలుకుంటున్నవారి సంఖ్య ప్రపంచంలోనే అత్యధికంగా నమోదవుతుండడంతో రికవరీ రేటు విషయంలో భారత్ ప్రపంచంలోని మొదటి పది దేశాల జాబితాలోకి చేరింది.


కొవిడ్ -19కు వ్యతిరేకంగా ప్రపంచమంతా పోరాటం జరుగుతోంది. ఈ సందర్భంగా రెండు విషయాల్లో అందుతున్న నివేదికలు ప్రోత్సాహకరంగా వున్నాయి. మొదటిది కరోనానుంచి కోలుకున్నవారి సంఖ్య అక్టోబర్ 4 నాటికి 55 లక్షలు దాటింది. ఇది ప్రపంచంలోనే అత్యధికం. ఇక రెండో అంశం సెప్టెంబర్ 20నుంచి అక్టోబర్ 4 వరకూ ప్రతి రోజూ నమోదవుతున్న రికవరీలు (కోలుకుంటున్నవారు) ప్రతి రోజూ నమోదవుతున్న కొత్త కేసులకంటే అధికంగా వుంటున్నాయి. వరుసగా 14 రోజులపాటు కొత్త కేసులకంటే రికవరీలు అధికంగా వుంటే ఆ దేశంలో కరోనా గరిష్టదశకు చేరుకున్నట్టుగా ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిగణిస్తోంది.

భారత్ లో రికవరీ రేటు 84.34 శాతానికి చేరుకుంది. ఇది ప్రపంచంలోనే అత్యధికం. సులువుగా చెప్పాలంటే వందమంది రోగులకుగాను 84 మంది కోలుకుంటున్నారు. ఇంతవరకూ దేశంలో నమోదైన కొవిడ్ -19 కేసులు 66, 23, 515. వీటిలో 55, 85, 645 మంది కోలుకున్నారు. కరోనా మహమ్మారి కారణంగా ఇంతవరకూ 1, 02, 723 మంది మరణించారు. మరణాల రేటు 1.55 శాతమన్నమాట. 70 శాతం రికవరీ రేటు నమోదవుతున్న రాష్ట్రాలు మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఉత్తర్ ప్రదేశ్, ఢిల్లీ, ఒడిషా, కేరళ, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్. ఈ జాబితాలో మహారాష్ట్ర ప్రథమస్థానంలో వుంది.




"నా ప్రియమైన దేశ పౌరులారా ఈ కరోనా సమయంలో మీకు మరోసారి గుర్తు చేస్తున్నాను. తప్పకుండా మాస్కును ధరించండి. ఫేస్ షీల్డ్ లేకుండా బైటకు వెళ్లవద్దు. రెండు గజాల భౌతిక దూరమనేది మిమ్మల్ని , మీ కుటుంబ సభ్యులను కాపాడుతుంది. ఈ కొన్ని నియమాలనేవి కరోనాపై పోరాటంలో మన ఆయుధాలు. ప్రతి పౌరుని ప్రాణాలను కాపాడుకోవడానికి బలమైన వనరులివి. ఒక విషయాన్ని మరిచిపోవద్దు. టీకా వచ్చేంతవరకూ కరోనా కట్టడిలో మన కృషిని కొనసాగిస్తూనే వుండాలి.

**-ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ"**



| ఇంతవరకూ చేసిన పరీక్షలు | అక్టోబర్ 4న చేసిన పరీక్షలు |
|---|---|
| 7,99,82,394 | 9,89,860 |




Source:covid19india.org/

**భారతదేశంలో రికవరీ రేటు 84.34 శాతం**

**భారతదేశంలో మరణాల రేటు 1.55 శాతం**

# 'ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు తప్పనిసరి'

**సెప్టెంబర్ నెలలో 75 ఏళ్లు పూర్తి చేసుకున్న ఐక్యరాజ్యసమితి, నూతన ప్రపంచ అవసరాలకు అనుగుణంగా మారడానికి సిద్ధంగా వున్నట్టు కనిపించడం లేదు. తన ఏర్పాటు వెనకగల ఉద్దేశ్యాలకు న్యాయం చేయలేకపోతోంది.**



సంస్కరించబడిన బహుపాక్షిక వ్యవస్థ ఐక్యరాజ్యసమితిలో (ఐరాస) ఏర్పడాలని భారతదేశం కోరుకుంటోంది. ఎందుకంటే ఐరాసను ఏ ఆశయాలతోనైతే ప్రారంభించారో వాటికోసం పాటుపడడంలో ఆ సంస్థ అత్యంత ఘోరంగా విఫలమైంది. ఐక్యరాజ్య సమితి 75వ వార్షికోత్సవం సందర్భంగా మాట్లాడిన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ దీనికి సంబంధించి కొన్ని ముఖ్యమైన ప్రశ్నలను సంధించారు. అంతే కాదు సమస్యల పరిష్కారానికి చర్యలను కూడా సూచించారు.

ఐక్యరాజ్యసమితి ప్రారంభమైనప్పటినుంచీ కొన్ని విజయాలను సాధించినప్పటికీ, మొత్తం మీద చూసినప్పుడు వర్తమాన ప్రపంచంలో ప్రపంచ పౌరులు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యలను పరిష్కరించడంలో అది విఫలమైంది. ప్రపంచ దేశాలు సభ్యులుగా గల ఈ అంతర్జాతీయ సంస్థ కోవిడ్ -19 మహమ్మారి విషయంలో నిశ్శబ్ద ప్రేక్షకురాలిగా ఉండిపోవడం చూస్తే ఈ సంస్థను వెంటనే, పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్న సంగతి తెలుస్తుంది.

తన ప్రసంగంలో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ఇలా అన్నారు. ఐరాస స్పందించాల్సిన తీరులోను, చేపట్టే విధానాల్లోను, సంస్థ స్వభావంలోను వెంటనే సంస్కరణలు తేవాలి. ఇది నేటి అవసరం. ఐరాసలో చేపట్టిన సంస్కరణల కార్యక్రమం పూర్తవ్వడంకోసం భారతదేశ ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఐరాసలో సంస్కరణల కార్యక్రమం ఎప్పటికైనా సహేతుకమైన ముగింపుకు చేరుకుంటుందా అని ప్రజలు ఆందోళన చెందుతున్నారని ప్రధాని తన ప్రసంగంలో పేర్కొన్నారు.

ఒక దేశం ఎంతకాలం ఎదురు చూడాలి? ముఖ్యంగా ఆ దేశంలో వస్తున్న మార్పులు ప్రపంచంలోని అధిక భాగాన్ని ప్రభావితం చేస్తున్నప్పుడు ఇంకా ఎంతకాలం ఎదురు చూడాలి? అని ప్రధాని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఈ 21వ శతాబ్దంలో వర్తమాన ప్రపంచ అవసరాలు, భవిష్యత్తులో రాబోయే అవసరాలు గతంతో పోలిస్తే చాలా భిన్నమైనవి. 1945లో అప్పటి పరిస్థితులకు అనుగుణంగా తయారైన ఐరాస స్వభావం ఇప్పటికీ అలాగే వుండడం సముచితమేనా? ఐరాస ఏర్పడిన తర్వాతనుంచి మూడో ప్రపంచ యుద్ధం రాకుండా ప్రపంచ దేశాలు ఎలాగోలా నెట్టుకొస్తున్నాయి. అయితే, ప్రపంచవ్యాప్తంగా అక్కడక్కడా జరిగే యుద్ధాలు, పౌర ఘర్షణలు, ఉగ్రవాదుల దాడులు ఆయా ప్రాంతాలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. లక్షలాది మంది ప్రజలను శరణార్థులను చేస్తున్నాయి. ఐకరాజ్యసమితి తీసుకుంటున్న చర్యలు ఆయా సంక్షోభాలను పరిష్కరించలేకపోతున్నాయి. గత 8-9 నెలలుగా కరోనాతో ప్రపంచం పోరాటం చేస్తోంది.

## భారత్: అభివృద్ధిలో నూతన నమూనా

* అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ గణనీయంగా వృద్ధి చెందడానికిగాను స్వయం సమృద్ధ భారతదేశం దోహదం చేస్తుంది.
* 40 కోట్ల మంది భారతీయులను బ్యాంకుల వ్యవస్థల్లోకి తీసుకురావడం ద్వారా కోట్లాది మంది జీవితాల్లో మార్పులు తెచ్చిన భారతదేశం.
* బహిరంగ మలవిసర్జన లేకుండా చేయడం ద్వారా 60 కోట్ల మందికి లబ్ధి. ఇది నాలుగైదు సంవత్సరాల్లోనే సాధించిన విజయం.
* 50 కోట్ల మంది ప్రజలకు ఆరోగ్యభద్రతనందించే సేవలు
* ప్రజలకు సాధికారత కలిగించేలా పారదర్శకంగా డిజిటల్ లావాదేవీలు జరపడంలో ప్రపంచంలోనే ముందువరసలో నిలుస్తున్న భారతదేశం.
* 2025నాటికి దేశంలో క్షయ వ్యాధి లేకుండా చేయడానికిగాను భారీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న భారత్.
* దేశంలో 15 కోట్ల గ్రామీణ కుటుంబాలకు కుళాయి పైపులద్వారా తాగునీటిని అందించే కార్యక్రమాన్ని అమలు చేస్తున్న భారత్.
* ఆరు లక్షల గ్రామాలకు బ్రాడ్ బ్యాండ్ ఆప్టికల్ ఫైబర్ నెట్ వర్క్ సౌకర్యం కల్పించడానికిగాను భారీ ప్రాజెక్టును ప్రారంభించిన భారత్.
* మహిళలకు 26 వారాలపాటు జీతంతో కూడిన ప్రసూతి సెలవుల సౌకర్యాన్ని ఇస్తున్న దేశాల సరసన భారతదేశం.

## ప్రపంచ శాంతి కోసం నిబద్ధతతో కృషి

* ఐక్య రాజ్య సమితి భద్రతా మండలిలో తాత్కాలిక సభ్యురాలి హోదాలో వున్న భారత్. జనవరి 2021 నుంచి రెండేళ్లపాటు ప్రపంచ సంక్షేమం కోసం ప్రధాన పాత్ర పోషించనున్న భారతదేశం.
* ప్రపంచవ్యాప్తంగా ఏర్పాటు చేసిన యాభై శాంతి సంరక్షణ కార్యక్రమాల్లో సేవలను అందజేస్తున్న భారతదేశ సైనికులు.
* ఐక్యరాజ్యసమితి శాంతి సంరక్షణ కార్యక్రమాల్లో సేవలందిస్తూ చనిపోయిన సైనికుల్లో అధికులు భారతీయ సైనికులే.
* అంతర్జాతీయ అహింసా దినోత్సవం అక్టోబర్ 2. అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21.
* భారతదేశ చొరవ కారణంగా విపత్తు నివారణ మౌలిక సదుపాయాల వేదిక, అంతర్జాతీయ సౌర వేదిక ఏర్పాటు.
* ఇరుగుపొరుగు దేశాలకు మొదటి ప్రాధాన్యత నిచ్చే విధానం నుంచి యాక్ట్ ఈస్ట్ పాలసీ వరకూ, ఇండో పసిఫిక్ ప్రాంతం విషయంలో అమలు చేస్తున్న భారత్ విధానం వరకూ... భారత్ చేపట్టే ప్రతి కార్యక్రమం ఈ ప్రాంతంలో అందరి అభివృద్ధికోసం, భద్రత కోసమే. మానవాళి క్షేమం కోసం నిత్యం కృషి చేస్తున్న భారత్.
* ప్రపంచవ్యాప్తంగా 150 దేశాలకు అత్యవసర మందులను సరఫరా చేసిన భారతదేశ మందుల తయారీ పరిశ్రమ.
* పపంచంలోనే అత్యధిక స్థాయిలో టీకాలను ఉత్పత్తి చేసే దేశం భారతదేశం. ఈ నేపథ్యంలో కరోనా మహమ్మారిపై పోరాటంలో భాగంగా టీకా ఉత్పత్తి చేసి, సరఫరా చేసే తన సామర్థ్యాన్ని ప్రపంచ శ్రేయస్సుకోసం వినియోగిస్తామని చెప్పిన భారత్.
* బలమైన దేశంగా వున్న సమయంలో ప్రపంచానికి ఎలాంటి ఇబ్బంది కలగజేయని భారతదేశం. అలాగే బలహీనంగా వున్నప్పుడు కూడా ఎవరి మీదా ఆధారపడకుండా వృద్ధి సాధించిన భారతదేశం.

### తాత్కాలిక సభ్య దేశంగా ఎన్నికైన భారత్

* ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తాత్కాలిక సభ్యురాలిగా జూన్ 17, 2020న ఎన్నికైన భారతదేశం. రెండు సంవత్సరాలపాటు హోదా. తాత్కాలిక సభ్యురాలిగా 8వ సారి ఎన్నికైన భారత్.
* ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో 15 దేశాలు సభ్యత్వం కలిగి వున్నాయి. వాటిలో ఐదు దేశాలు శాశ్వత సభ్యత్వం కలిగి వున్నాయి. అవి అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, చైనా. మిగతా పది దేశాలు తాత్కాలిక సభ్యత్వం కలిగి వున్నాయి. తాత్కాలిక సభ్యుల్లో సగం మందిని ప్రతి ఏడాది ఎన్నుకొని వాటికి రెండేళ్ల సభ్యత్వ హోదా ఇస్తారు.

ఈ మహమ్మారికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ఐరాస పాత్ర ఏంటి? 'వసుధైవ కుటుంబకం' అంటే ప్రపంచాన్నే కుటుంబంగా భావించే దేశం భారతదేశం. కాబట్టి ప్రపంచ దేశాలకు తన సహాయాన్ని అందిస్తోంది. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం. 130 కోట్ల జనాభా కలిగి వుంది. ప్రపంచ జనాభాలో 18 శాతం భారత్ లో వుంది. అయినా సరే ఐక్యరాజ్యసమితి పరంగా చూసినప్పుడు ఆ సంస్థలో నిర్ణయాలు తీసుకునే వ్యవస్థల్లో భారతదేశానికి చోటు లేదు. ఐరాస కార్యక్రమాల్లో పాల్గొంటూ సహాయం అందిస్తున్న భారతదేశం ఆ సంస్థలో విస్తృతస్థాయి పాత్ర పోషించాలని ఈ రోజున ప్రతి భారతీయుడు కోరుకుంటున్నాడు అని ప్రధాని అన్నారు. ఐరాస తన 75వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఈ సంస్థలో సభ్యులైన దేశాలు ఈ ఉన్నతమైన సంస్థ ఆశయాలకు అనుగుణంగా దృఢమైన నిబద్ధతతో కృషి చేసి ఐరాస ఆశయాలకు అనుగుణంగా అది రూపొందేలా కృషి చేస్తారనే సంకల్పాన్ని ప్రధాని తన ప్రసంగంలో వ్యక్తం చేశారు.

యు.ఎన్.జి.ఎ ప్రధాని ప్రసంగం పూర్తిపాఠం కోసం క్యు ఆర్ కోడ్ ను స్కాన్ చేయండి



భద్రంగా వుండడానికిగాను ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రభుత్వం చెబుతూనే వుంది. మేం ప్రాక్టీస్ మొదలుపెట్టాం. ప్రస్తుతం అది బాగానే నడుస్తోంది. అయితే టోర్నమెంట్లు, క్రీడా కార్యక్రమాలు జరగడం లేదు.

● పి.వి. సింధు

# అనుకూల దృక్పథంతో, భవిష్యత్ పట్ల ఆశతో కరోనాపై సమరం

కొవిడ్ -19 మహమ్మారి కారణంగా జీవితం స్తబ్దుగా అయిపోయింది. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ ఇంటికే పరిమితమయ్యారు. టోర్నమెంట్లు రద్దయ్యాయి. ఆఖరికి ఒలంపిక్స్ కూడా వాయిదా పడింది. అయితే అన్నిటికన్నా ముఖ్యం మన జీవితం. కాబట్టి ఆరోగ్య భద్రతకోసం ఇంటికే పరిమితం కావాలి. కరోనా వైరస్ ఎక్కడైనా వుండవచ్చు, అది చాలా వేగంగా విస్తరిస్తోంది. అందుకే నేను ఇంట్లోనే వుండి నా శిక్షణ కార్యక్రమాల్ని కొనసాగిస్తున్నాను. భారత్ లోనే కాదు ప్రపంచంలో ఎక్కడైనా సరే ప్రయాణం చేయడం ప్రమాదకరం. క్రీడాకారులుగా మేం పాజిటివ్ (సానుకూల దృక్పథం)గా వుండాలి. ఓపిగ్గా, త్వరలో అంతా మంచి జరుగుతుందనే ఆకాంక్షతో మేం జీవిస్తుంటాం.

కొవిడ్ -19 మహమ్మారి నివారణ కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. ప్రజలకు అండదండలు అందిస్తున్నందుకుగాను ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఒలంపిక్స్ పోటీలు వచ్చే ఏడాది నిర్వహించాలని నిర్ణయించారు కాబట్టి వాటికి ఎంపికయ్యే అవకాశమున్నవారిని మాత్రమే శిక్షణ తీసుకోవడానికి అనుమతించారు. భద్రంగా వుండడానికిగాను ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రభుత్వం చెబుతూనే వుంది. మేం ప్రాక్టీస్ మొదలుపెట్టాం. ప్రస్తుతం అది బాగానే నడుస్తోంది. అయితే టోర్నమెంట్లు, క్రీడా కార్యక్రమాలు జరగడం లేదు. ప్రభుత్వం క్రమం తప్పకుండా అడ్వయిజరీ విడుదల చేస్తూనే వుంది. చాలా మంది క్రీడాకారులు మానసిక ఆందోళనకు గురై వుండవచ్చు. భవిష్యత్తులో ఏం జరుగుతందనే ఆలోచనలతో వారు ఆవేదనగా వుండవచ్చు. అయితే నేను ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. ఈ సమస్య ఒక్కరిది మాత్రమే కాదు. ఇది అంతర్జాతీయ సంక్షోభం. కొవిడ్ -19 కారణంగా క్రీడాకారుల ఆదాయం కూడా ప్రభావితమై వుంటుంది. త్వరలోనే పరిస్థితులు చక్కబడతాయని నేను భావిస్తున్నాను.

దేశంలోకి కరోనా రాక ముందు మేం క్రీడాకారులుగా నిత్యం శిక్షణలోను, ప్రయాణాల్లోను మునిగి తేలుతూ వుండేవాళ్లం. చాలా టోర్నమెంట్ల కారణంగా నేను కూడా ప్రయాణాలు చేస్తూ క్షణం తీరిక లేకుండా గడిపాను. గత నాలుగైదు నెలలుగా మనందరమూ ఇంటికే పరిమితమై వున్నాం. అయితే, మనం ఏదో ఒక వ్యాపకంతో గడపడం చాలా ముఖ్యం. ఏదో ఒక పని చేస్తూ గడపాలని నేను క్రీడాకారులకు సలహా ఇస్తున్నాను. మనం బైటకు వెళ్లి, ఆటలు ఆడుకునే పరిస్థితి లేదు కాబట్టి శిక్షణ, వ్యాయామాలకు తప్పనిసరిగా ప్రాధాన్యత ఇవ్వాలి. అవి చాలా ముఖ్యం.

పరిస్థితులు చక్కబడ్డ తర్వాత కూడా జాగ్రత్తగా వుండడం మంచిది. భద్రతను గాలికి వదిలేయవద్దు. జాగ్రత్తగా వుంటూ భౌతిక దూరాన్ని పాటించాలి. మాస్కులు ధరించాలి. టోర్నమెంట్లు ఆడడానికి వెళ్లినప్పుడు, ప్రయాణం చేస్తున్నప్పుడు ఇది చాలా ముఖ్యం. ప్రతి ఒక్కరూ అవసరమైనప్పుడల్లా చేతులను శుభ్రం చేసుకుంటూనే వుండాలి. భౌతిక దూరాన్ని పాటిస్తూనే వుండాలి. టోర్నమెంట్లు ఆడడం మొదలవ్వగానే ముఖ్యంగా బ్యాడ్మింటన్ టోర్నమెంట్లలో కరచాలనం చేయడం ఆపేయాలి. ప్రతి ఒక్కరూ నివారణకు చర్యలు తీసుకోవాలి. మాస్కులు ధరించాలనే నియమాన్ని తప్పనిసరిగా పాటించాలి. బైట నుంచి ఇంటికి వచ్చిన తర్వాత తప్పకుండా స్నానం చేయాలనే విషయాన్ని అలవాటుగా చేసుకోవాలి. త్వరలోనే కోర్టులకు వెళ్లి ఆటలు ఆడతామని భావిస్తున్నాను. ప్రేక్షకులు లేకుండా టోర్నమెంట్లు జరగవచ్చు. అలాంటి పరిస్థితికి మనం అలవాటు పడాలి.



# మంచు స్థూపాలతో లద్దాఖ్ లో స్వయం సమృద్ధ గిరిజన గ్రామాలు

**లద్దాఖ్ గిరిజన గ్రామాల్లో చేపట్టిన వినూత్నమైన నీటి నిర్వహణ వ్యవస్థ కారణంగా సంప్రదాయ వ్యవసాయానికి ఊపిరి పోసినట్టయింది. తద్వారా ప్రజల్లో ఆత్మ నిర్భర్ స్ఫూర్తి కలగడమే కాకుండా యువతపరంగా వలసల్ని ఆపినట్టయింది.**

సముద్ర మట్టానికి మూడు వేల మీటర్ల ఎత్తులో గల ప్రాంతం లద్దాఖ్. ప్రపంచానికి "పైకప్పు"గా అత్యంత ఎత్తయిన ప్రాంతాల్లో ఒకటిగా పేరొందింది. లద్దాఖ్ లో గల ఎడారిలాంటి ప్రాంతాల్లో గ్రామాలు అక్కడి ఒయాసిస్సుల మీద ఆధారపడి మనుగడ సాగిస్తున్నాయి. ఎండాకాలంలో మంచు కరిగిన నీటితో ఏర్పడిన నీటి బుగ్గల సమీపంలో వున్న గ్రామాల ప్రజలు వాటి మీద ఆధారపడి జీవిస్తున్నారు.

అయితే గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతాల్లో నీటి కొరత అధికమవుతోంది. నానాటికి ఉష్ణోగ్రతలు పెరగడం, నీటి వనరులైన గ్లేసియర్లు తగ్గిపోవడంతో నీటి లభ్యత తగ్గిపోతోంది. నీటి కొరత బారిన పడ్డ గ్రామాలు తమ వ్యవసాయాన్ని వదిలేసి ఇతర ప్రాంతాలకు వలస పోతుంటారు.

అయితే, మంచు స్థూపాలను నెలకొల్పడం ఈ సమస్యకు పరిష్కారం చూపుతోంది.నీటి కొరత తద్వారా వచ్చే సమస్యలను తొలగించడానికిగాను మంచు స్థూపాలు పనికొస్తున్నాయి. గిరిజన వ్యవహారాల కేంద్ర మంత్రిత్వశాఖ గత ఏడాది నవంబర్ నెలలో ఒక ప్రాజెక్ట్ ప్రారంభించింది. ఇది లద్దాఖ్ లోని హిమాలయన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్ నేటివ్స్ తో కలిసి గిరిజన ప్రజలకు సంబంధించిన పరిశోధన, డాక్యుమెంటేషన్, అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్ట్. ఇందులో ఒక ముఖ్యమైన అంశం ప్రజలు వదిలేసిన గ్రామాలకు సంబంధించినది. ఈ గ్రామాల్లో మంచు స్థూపాల ద్వారా వీటిని పునరుద్ధరించి, ప్రజలకు పునరావాసం కల్పించడం జరుగుతోంది.

2019-20 ఏడాదికిగాను లద్దాఖ్ వ్యాప్తంగా 26 ప్రాంతాల్లో మంచు స్థూపాలను తయారు చేయడానికి కేంద్ర మంత్రిత్వ శాఖ సహాయం చేసింది. ఈ కార్యక్రమానికి సంబంధించి 250 మంది స్థానికులకు శిక్షణ ఇచ్చారు. అదనంగా వర్క్ షాపులు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. వీటి ద్వారా ఈ ప్రాజెక్ట్ కు సంబంధించి అవగాహన కల్పించారు. తద్వారా శీతాకాలంలో దాదాపు 7.5 కోట్ల లీటర్ల నీటిని సంరక్షించడం జరిగింది. పర్యావరణ పర్యాటక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. వీటి ద్వారా స్థానిక యువతకు వ్యాపార అవకాశాలను కల్పించడానికిగాను మొదటి లద్దాఖ్ మంచు పర్వత అధిరోహణ ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది. గత ఏడాది నవంబర్ నెల ప్రారంభంలో ఈ ప్రాజెక్ట్ ను ప్రారంభించారు. గ్లేసియర్లు అంతరించడంవల్ల 2012లో ఖాళీ అయిపోయిన కులుం గ్రామాన్ని పునరుద్ధరించడం కోసం ఈ గ్రామంలో ఈ ప్రాజెక్ట్ ను మొదటిసారిగా గత ఏడాది ప్రారంభించారు.

కులుం గ్రామ సమీపంలో ఫిబ్రవరి 2020 నాటికి 45 అడుగుల మంచు స్థూపం ఏర్పడింది. ఇది మూడు లక్షల లీటర్ల నీటిని సంరక్షించింది. ఇది ఏప్రిల్ నెల ఆఖరినాటికి కరిగిపోయి కులుం ప్రాంత పొలాలకు కావలసిన నీటిని అందించింది.

రాబోయే శీతాకాలంలో లద్దాఖ్ వ్యాప్తంగా 50 ప్రాంతాల్లో మంచు స్థూపాలను నెలకొల్పాలని ప్రతిపాదించడం జరిగింది. రాబోయే సంవత్సరాల్లో ఈ ప్రాజెక్ట్ లో మార్పులు చేయాలని సంకల్పించారు. దాంతో నీటి నిర్వహణ వ్యూహాల నుంచి సమగ్రమైన పునరావాస నమూనాగా ఇది అవతరించనున్నది. ఇందుకోసం చేపట్టే కార్యక్రమాల వివరాలు ఇలా వున్నాయి.

* లోయ పై ప్రాంతాల్లో మొక్కలు నాటి చెట్లను పెంచడం ద్వారా వాతావరణంలో కార్బన్ తొలగిస్తారు. అంతే కాదు ఈ పని వల్ల వర్షాకాల వరదలకు అడ్డుకట్ట పడుతుంది.
* బిందు సేద్యం, హైడ్రోఫోనిక్ వ్యవస్థల ద్వారా నీటిని పొదుపుగా వాడుకునే నీటి పారుదల ద్వారా ఆధునిక వ్యవసాయాన్ని చేపడతారు.
* నిత్యం వాడుకోవడానికి వీలుగా పవన, సౌర, బయోగ్యాస్ మొదలైన ప్రత్యామ్నాయ సాంకేతికతలను వినియోగిస్తారు.


యువత వలసల్ని ఆపడానికిగాను గుర్తించిన గ్రామాల్లో ఉపాధి అవకాశాలను కల్పిస్తారు. హిమాలయన్ ఫార్మ్ స్టేస్ అనే కార్యక్రమంద్వారా వ్యవసాయదారుల గృహాల్లో పర్యాటకులకు విడిది ఏర్పాటు చేస్తారు. ఈ విడిది ప్రాంతాల నిర్వహణ కోసం గ్రామాల్లోని వృద్ధుల సేవలను తీసుకుంటారు.



# కరోనా కాలంలో అవకాశాలు

**కరోనాపై పోరాటంలో భాగంగా మెడికేటెడ్ మాస్కును తయారు చేసిన బాంబే ఐఐటి; డాబాపై మొక్కలు పెంచుతున్న పర్యావరణ ప్రేమికుడు**

## ఆరు నెలలపాటు వినియోగించగలిగే మాస్కులు



ఈ కరోనా సమయంలో ప్రతి ఒక్కరికీ మాస్కులు తప్పనిసరి. అయితే వాటిని తరచూ మార్చడమనేది ఖర్చుతో కూడుకున్న పని. అంతే కాదు వనరులు కూడా వృథా అవుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో మార్చాల్సిన అవసరం లేని మాస్కు అనేది ఒక వరంలాంటిదేనని చెప్పవచ్చు. ఇలాంటిది తయారు చేయడమనేది ఒక సవాల్ లాంటిదే. బాంబే ఐఐటి, జీవికా దీదీస్ సంస్థతో కలిసి చాలా కాలంపాటు మన్నికయ్యే మెడికేటెడ్ మాస్కును తయారు చేసింది. జీవికా దీదీస్ అనే సంస్థ మహిళల స్వయం సమృద్ధికోసం గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న సంస్థ. ఈ మెడికేటెడ్ మాస్కును ఉతకాల్సిన అవసరం లేకుండా ఆరు నెలలపాటు వినియోగించవచ్చు. బాంబే ఐఐటి నిపుణులు వైశాలి, పట్నా జిల్లాలకు చెందిన జీవికా దీదీలకు ఆన్ లైన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. తద్వారా వారు తయారు చేసిన 5 లక్షల మాస్కులను ఆరోగ్యశాఖకు సరఫరా చేయడం జరిగింది. అవి మార్కెట్లో అందరికీ అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ మాస్కులను ఉపయోగించాలని ఎన్నికల కమిషన్ కూడా నిర్ణయించింది. జీవికా దీదీలు బాంబే ఐఐటివారు తమకు అందించిన వైరస్ వ్యతిరేక రసాయనిక ద్రవాన్ని, వేడినీటిలో కలిపి ఒక ద్రావణాన్ని తయారు చేశారు. మాస్కులను ఈ ద్రావణంలో ముంచి ఆరబెట్టి ప్యాక్ చేసి సరఫరా చేస్తున్నారు. డ్యురాపాట్ సాంకేతికతను వాడడం ద్వారా కోటింగ్ అనేది మాస్కు బట్ట మీద యాంటీ బ్యాక్టీరియల్, యంటీ వైరల్ కాంపొనెంట్లను కలుపుతుంది. ద్రావణంలో ముంచడమనే సులవైన ప్రక్రియ ద్వారా ఈ పని అయిపోతుంది. జీవికా దీదీలు ప్రతి రోజు ఒక్కొక్కరు 200-300 వరకు మాస్కులను తయారు చేస్తూ రూ. వేయిదాకా సంపాదిస్తున్నారు.

## నగరీకరణ నేపథ్యంలో ఆకుపచ్చదనం



ఆధునిక నగరాలంటే కాంక్రీట్ అరణ్యాలు. ఇలాంటి నగరాల్లో ఆకుపచ్చదనాన్ని కనులారా తిలకించడమనేది అసాధ్యంగా కనిపిస్తోంది. అయితే మనసుంటే మార్గముంటుందని అని భావించేవారికి మాత్రం అది సాధ్యమే. ఢిల్లీకి చెందిన పర్యావరణ ప్రేమికుడు పదం సింగ్ ఈ కరోనా సమయంలో తన ఇంటి డాబాను ఆకుపచ్చదనంతో కళకళలాడే తోటలాగా మార్చారు. ఆయన తన మిద్దెతోటలో 105 రకాల మొక్కలను పెంచుతున్నారు. వీటిలో మామిడి, జామ, నిమ్మ, ద్రాక్ష, నారింజ, బత్తాయి, కినూ, దానిమ్మలాంటి 35 రకాల పండ్ల మొక్కలున్నాయి. పండ్లతోపాటు 15 రకాల కూరగాయల పంటల్ని ఆయన తన మిద్దెతోటలో పండిస్తున్నారు. వాటిలో బీర, సొర, కాకర, వంకాయ, ఆకుకూరలు, మిర్చి పంటలున్నాయి. కరోనా వచ్చిన తర్వాత లాక్ డౌన్ కారణంగా అందరూ ఆందోళన చెందారు. అయితే నేను దీన్ని అవకాశంగా భావించి సద్వినియోగం చేసుకున్నాను.. నేను మొక్కలను పెంచడమే కాకుండా ఆ పని చేయాలని ఇతరులను ప్రోత్సాహించానని పదంసింగ్ అంటున్నారు. మిద్దెతోటపై అవగాహన పెంచడానికిగాను ఆయన వాట్సాప్ గ్రూప్ నిర్వహిస్తున్నారు. అంతే కాదు పేదవారికి తన మిద్దె తోటలో పండిన పంటల్ని పంచుతున్నాడు. అన్ లాక్ మొదలైన తర్వాత చాలా మంది పదంసింగ్ ను కలిసి మిద్దె తోట పెంపకం ఎలా చేయాలో తెలుసుకుంటున్నారు. పదంసింగ్ తన దగ్గరకు వచ్చినవారికి తోట గురించి చెప్పడమే కాకుండా మొక్కలను కూడా ఉచితంగా ఇచ్చి వారు తోట పెంపకాన్ని హాబీగా చేపట్టేలా ప్రోత్సహిస్తున్నారు.



Narendra Modi@narendramodi

130 కోట్ల జనాభా గల భారతదేశం ఐరాస కార్యక్రమాల్లో విస్తృతస్థాయి పాత్ర పోషించాలని ప్రతి భారతీయుడు కోరుకొంటున్నాడు.



Rajnath Singh@rajnath singh IDEX4

ఫౌజీ మన సైనికుల నూతన ఆలోచనా విధానాన్ని ప్రోత్సహిస్తుంది. సైనికుల అవసరాలకు అనుగుణంగా స్థాపించే అంకుర సంస్థలకు, మన సైనికులు తమ అవసరాలను సరైన రీతిలో తెలియజేసి, వారికి కావలసినవి పొందగలరు.



Amit Shah@ amitShah

ఈశ్వర చంద్ర విద్యాసాగర్ మహిళల హక్కులకై పోరాడి, వితంతు వివాహాలను ప్రోత్సహించారు. ఆయన వారసత్వం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం.



Office of Nitin Gadkar@#SadakSurakshaJeevanRaksha

సడక్ సురక్షా జీవన్ రక్షా సర్టిఫికెట్ గడువు డాక్యుమెంట్ల జారీ, వాహనాన్ని ఇన్ స్పెక్ట్ చేసిన తారీకు, సమయం, ఆఫీసర్ వివరాలు ఉంటాయి.



Dharmendra Pradhan@

గత ఆరేళ్ళలో భారత్ ఇంధన భద్రత పెరిగింది. మనం ఇప్పుడు 30 దేశాల నుంచి మన అవసరాలకు ముడి చమురు దిగుమతి చేసుకొంటున్నాము.



Hardeep Singh Puri@

29 సెప్టెంబరు 2020 వరకు ప్రయాణీకులు 1,18,861; డిపార్చర్స్ 1338; అరైవల్స్ 1334; విమానాశ్రయాలను సందర్శించిన వారి సంఖ్య 2,37,632


ADDRESS AT UNGA

PM takes swipe at China, questions UN role in pandemic

Prime Minister Narendra Modi addresses the UNGA. UN

MANN KI BAAT

With stories of innovation, PM stresses: farmers the heart of Atmanirbhar nation

EXPRESS NEWS SERVICE
NEW DELHI, SEPTEMBER 27

Farmers can sell 'anywhere and to anyone': PM

Modi-Hasina virtual meeting likely in D...

The Modi I know

SENIOR QUAD OFFICIALS MEET

PM Modi speaks to Japan counterpart, focus on open and inclusive Indo-Pacific

SHUBHAJIT ROY
NEW DELHI, SEPTEMBER 25

VIRTUAL BILATERAL MEET WITH RAJAPAKSA

High priority for Lanka ties, says PM as he flags fishermen, Tamil issues

SHUBHAJIT ROY
NEW DELHI, SEPTEMBER 26

PM Narendra Modi and his Sri Lanka counterpart Mahinda Rajapaksa during their virtual meeting on Saturday. PTI

PEN TO PAPER

EXPLAINED
Eye on China, India engages Rajapaksas

India inks 1st green pact with Denmark

TRIBUNE NEWS SERVICE
NEW DELHI, SEPTEMBER 28

RNI No. :
DELTEL/2020/78829
October: 16-31, 2020

న్యూ ఇండియా
# సమాచార్
పక్షపత్రిక

RNI Registered No. DELTEL/2020/78829, Delhi Postal License No DL (S)-1/3546/2020-22, WPP NO U (S)-94, posting at BPC, MEGHDOOT BHAWAN, NEW DELHI-110001 On 13-17 advance Fortnightly, (Publishing Date October 5, 2020, Pages-36)

# "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్"



"కౌటిల్యుని దౌత్య విధానం, శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు కలగలిపిన వ్యక్తిత్వం సర్దార్ పటేల్ స్వంతం. నాటి రాజస్థానాలను ఉద్దేశించి ఆయన చెప్పిన మాటలివి. మన దేశంలో అంతర్గత కలహాలు, శత్రుత్వాల కారణంగానే మనం విదేశీయుల దండయాత్రల్లో ఓడిపోయాం. ఆ తప్పులను మనం ఇక ముందు చేయకూడదు. ఆ తప్పులు చేసి ఇతరుల చేతిలో బానిసలుగా మగ్గే పనిని ఇక ముందు చేయకూడదని సర్దార్ అన్నారు. ఆయన మాటలు విన్న తర్వాత ఐకమత్యంలోని బలంగురించి అవగాహన పెంచుకొని నాటి రాజస్థానాలన్నీ తమ రాజ్యాలను భారతదేశంలో కలిపాయి. ఆ విధంగా భారతదేశం ఒక్కటిగా అవతరించింది."

-సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహావిష్కరణ సభలో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ చేసిన ప్రసంగం నుంచి

Telugu Issue 8

Published & Printed by: Satyendra Prakash, DG, BOC on behalf of Bureau of Outreach and Communication | Editor: Kuldeep Singh Dhatwalia , PDG, PIB, New Delhi | Published from Bureau of Outreach and Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003 | Printed at Infinity Advertising services Pvt Ltd. FBD-One Corporate Park, 10th floor, New Delhi-Faridabad border, NH-1, Faridabad-121003